ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 12 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO గురువారం 12-4-1956 Reg. No. M. 1118. 10 పేజీలు 1 అణా

స్వాగతం

[శ్రీ గోవెల్లరామమూర్తిశాస్త్రి]

శ్లో॥ శ్రీమన్! కాలమయ స్వరూప, భగవన్! భోః హార్దికం స్వాగతం
ఆంధ్ర శ్రీ సుముఖాయ, దుర్ముఖ సమ్రారంభ రూపాయ, తే
ఆంధ్రశ్రీః పరివర్ధతాం, భువినవఖ్యాతిం సమాపద్యతాం
సౌహార్దం భృశమేధతాం, బుధజన శ్లాఘ్యాం ప్రథూ జన్మనాం
శ్రేయః స్యాత్ భువి తావకీన కరుణాపాంగైః నవే వత్సరే॥

శ్రీ ప్రాజ బాహే త్వదీయాత్మభావం
భవాన్ సన్మఖే యుక్తమార్గం శ్రితానాం
తథా దుర్ముఖే త్వం కుమార్గే స్థితానాం
మతం తే ప్రశస్తం హి "దుష్టాయ దౌష్ట్యం".

నానాలంకృతి భూషితో త్రయ కలావిద్యాభవయోగ్యః తేః
ఆకాంతిస్థల రాజమాన పరిష ప్రంగస్థలే, ఝంఝుకైః
తోరూంచోద్భవ తారకైః, పదరటత్స్వర్ణ ఘంటోద్భవైః
నాదైః ఆంధ్ర యశోమనోజ్ఞరమణీ, స్వైరం,ముహుః, నృత్యతాం॥

రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానాన్ని పొందాలి

మన్మథ మాట దక్కించుకొని వెళ్ళిపోయింది. శాంతిస్థాపనా ప్రయత్నాలు పూర్తిగా ఫలప్రదం కాలేదు. పూర్తిగా విఫలమూ కాలేదు. యథాస్థితికి భంగం కలగనందుకే నిఖిల ప్రపంచమూ సంతోషించింది. వెళ్ళిపోయిన రోజులే ఎప్పుడూ మంచివి! భవిష్యత్తు,ఎప్పుడూ అస్థిరమేకదా! ముందుకాలంలో ప్రాప్తించనున్న మంచిచెడ్డలకు, శుభాశుభాలకు సమంగా, స్థైర్యంతో సిద్ధం కావాలి.

దుర్ముఖాగమనం అంత శుభ సూచకంగా లేదు. పశ్చిమాసియా మేఘావృత మౌతున్నది. యుద్ధసన్నాహాలు విపరీతంగా, విస్తృతంగా సాగుతున్నవి. ద్వితీయ ప్రపంచ సంగ్రామం సమాప్తం కాకపూర్వమే, తృతీయ సంగ్రామం మధ్యప్రాచ్యంలో ప్రారంభమవుతుందని అమెరికా రాజ్యాంగ తంత్రజ్ఞులు కొందరు ప్రశ్న చెప్పారు. పశ్చిమాసియాలో ఆరుమాసాలుగా జరుగుతున్న ఆయుధాల పోటీ చూస్తే వీరి జోస్యం ఫలించేటట్లే కన్పిస్తుంది.

మన్మథలో ప్రారంభమైన ప్రపంచ శాంతిసాధనా కృషి దుర్ముఖిలో పూర్తిగా విఫలమవుతుందా? అమెరికా రాజ్యాంగ తంత్రజ్ఞులు మాట నిలుపుకుంటారా?

అన్ని రంగాల్లోనూ, ఒక్క నైతికరంగంలో తప్ప, వ్యక్తుల మధ్య, జాతులమధ్య, దేశాల మధ్య పోటీ క్షణక్షణం తీవ్రమౌతున్నది. పోటీ తీవ్రమవడంతో స్పర్ధలు పెరిగిపోతున్నవి. పరస్పర విశ్వాసాలు పూర్తిగా అంతరించి, అవిశ్వాసాలు వృద్ధి అయినవి.

నమ్మకంమీద ఎంతపని అయినా చేయవచ్చు. నమ్మకం పోయిన తరువాత ఎంత స్వల్ప పని అయినా, విశ్వప్రయత్నం చేసినప్పటికీ, సానుకూలం కాదు. భారతదేశంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ మొదలు, ప్రపంచంలో అణుశస్త్రాల నిషేధంవరకూ, ప్రతిదీ ఒక బృహత్ సమస్యగా తయారుకావడానికి ఈ అపనమ్మకాలు, అవిశ్వాసాలు కారణం. ఆత్మవిశ్వాసం లోపించినప్పుడు, ఆత్మనిగ్రహం లేనప్పుడు అవిశ్వాసాలు, ఏర్పడ్డం, క్రమంగా ప్రబలడం సహజం.

మంచికి గాని, చెడుకు గాని దుర్ముఖ సంవత్సరం చరిత్రాత్మకం కానున్న సూచనలు కన్పిస్తున్నవి. సోవియట్ నాయకులు బ్రిటన్‌ను సందర్శిస్తున్నారు. భారత ప్రధానమంత్రి అమెరికా అధ్యక్షుని కలుసుకుంటున్నారు. ఈ సమాగమాలవల్ల, సమావేశాలవల్ల ప్రపంచసమస్యలు పరిష్కారమైపోవు. కాని పరిష్కార ప్రయత్నాలు ఫలించడానికి అనుకూలపరిస్థితులు ఏర్పడతవి.

విజయలో ఆంధ్రులకు స్వరాష్ట్రం సిద్ధించింది. దుర్ముఖిలో విశాలాంధ్ర ఏర్పడుచున్నది. భారతదేశంలోని ఆంధ్రులందరూ ఒకే రాష్ట్రంలో వుండడం అసంభవం. కాని సంశ్లిష్ట ఆంధ్ర ప్రాంతాలన్నీ ఒకే రాష్ట్రంగా ఏర్పడ్డం సాధ్యము, వాంఛనీయము.మరొక అయిదు మాసాల్లో ఏర్పడనున్న విశాలాంధ్ర దక్షిణాపథంలోని ఆంధ్ర ప్రాంతాలన్నింటితో ఏర్పడ్డం లేదు. అటు ఉత్తరాదిన ఇటు దక్షిణాదిన సరిహద్దుల పునర్విచారణ జరుగవలసివుంది.

రాష్ట్ర స్వరూపం తాత్కాలికంగానే నిర్ణయమైంది. విశాలాంధ్రలో చేరడానికి అవకాశము, వీలువున్న ఆంధ్ర ప్రాంతాలన్నీ విశాలాంధ్రలో చేరిననాడే రాష్ట్రానికి స్థిరమైన స్వరూపం ఏర్పడుతుంది. సంపూర్ణాంధ్రరాష్ట్రం ఏర్పడుతుంది.

ఈ కార్యం సిద్ధించాలంటే ఆంధ్రకు సరియైన నాయకత్వం వుండాలి. అనుభవజ్ఞులు, విజ్ఞులు అయినవారికి నాయకత్వం లేదు. నాయకత్వం వహిస్తున్నవారికి ఆ రెండూ లోపించినవి. ప్రాజ్ఞులైనవారునాయకత్వం రాజకీయాలకు దూరంగా వుండాలని తీర్మానించుకున్నారు. కుల, మత విభేదాలు పెరిగి కుల, మత తత్వాలు ప్రజాహిత జీవితంలో కాలూనడంవల్ల సాం

4 వ పేజీ 8 వ కాలం చూడుడు

నవోదయము

[శ్రీ బొడ్డు బాపిరాజు]

రావయ్యా, వత్సరేశ్వర!
పూవులు పూవులుగ జగతి పుష్పించును నీ
పావన పాదరజశ్శ్రీ
ప్లావితమై ప్రాణకాంతి ప్రత్యణువు ప్రభూ!

కమ్మని కంఠమెత్తి కలకంఠ కవీంద్రుడు సుప్రభాత సూక్తమ్ము పఠించె, పల్లవ పతాకల తోరణగట్టి తీర్చి రంగమ్మగ ద్రోవ మావి పరదారులు, పూల నివాళు లెత్తి శాల్యమ్ముల వేపపూప జవరాండ్రిదె నిల్చిరి, స్వాగతార్ఘ్య పాద్యమ్ముల స్వీకరింపుచు పదార్పణ సేయుము తెన్గునేలలన్.

సాగన్ సాగ మహాంధ్రభావము దినాస్వప్నమ్ముగా, ఏ సంధ్యాగ్యగంబో తమ భార పండువయి కోర్కుల్ సేసు పండించెనే ప్రోగున్ మీ జయవాద మింక తెలుగున్ మున్కోటి కంఠాలలో శ్రీ గోదావరి కృష్ణ వేణికల నీచే వేణువాద ప్రగతిన్.

ముంన్నే దుందుభిపం బొనర్చితివో ఏమో కాని నీవు దుర్ముఖుండనన్నారుంగద, వత్సరావధిక భోగ్యంబైన బాల్యభ్రమాయన్నా దుర్విషయోగ మేమిటికి సేయన్? నీయశోంకూర ముల్పన్నీటన్ మొలకెత్తి మారుడదలన్ పాలింపుమీ చల్లగా!

తీరగన్ తొల్లి రథాలు, వెల్లువు నియంతృత్వంటు లీడాడు, మీ దమపంబోయిన శాంతికాముక ప్రజాస్వామ్యంబదే విశ్వ వ్యగ్వరణీయంబగుస్వామి, స్వామిల కహంకారమ్ము శోభించ దీతరి సౌమ్యంబనునట్లు రాచరికముల్ దైవార వర్ధిల్లుమా!

అడుగు పెట్టిపెట్టగానె తిరిచి నుదుఖుంతర
కోరగు పాడిపంట లుట్టుపుట్టు
ఇదుము తెరుగరాని వేల్పడి మేల్పడి
ఏలు తెల్గునాడు నేటి నేడు!



అఖిలభారత ఆర్యవైశ్య మహాసభలు

26 వ అఖిలభారత ఆర్యవైశ్య మహాసభలు 1956 వ సంవత్సరం, ఏప్రియలు, 28, 29 వ తేదీలలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జన్మస్థానమైన పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ క్షేత్రమున జరుగును. అనుబంధ మహాసభలుకూడ జరుపబడును. యావద్భారతములోని వైశ్య మహాజనులెల్లరు మహాసభలకు విచ్చేసి సభలను జయప్రదము చేయవలసినదిగా ప్రార్థించుచున్నాము.

ఆహ్వానసంఘము.

నైడా వెంకటరత్నం, జనరల్ కార్యదర్శి

పెనుగొండ, 9-4-56.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్ నోటీసు

ఈ క్రింది సాధారణ తీర్మానాన్ని సవరణతో లేదా లేకుండా ఆమోదించుటకుగాను, ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్ వాటాదారుల సర్వసభ్య సమావేశం మచిలీపట్టణం, కోటా టౌను మెంట్ రోడ్‌లోని బ్యాంకు రిజిష్టరు ఆఫీసువద్ద 5 వ మే 1956 తేదీ శనివారము సా॥ 4-30 గంటలకు జరుగునుండని యిందు మూలముగా తెలియపర్చటమైనది.

"బ్యాంకు వ్యాపారానికి ఎప్పటి కప్పుడు కావలసివచ్చే ఏదైనా మొత్తము, లేదా మొత్తాలు, ఎట్టి పరిమితిలేకుండా సెక్యూరిటీతో, లేకా లేకుండా, మరియు అలా అప్పుతీసుకున్న మొత్తము, లేదా మొత్తాలు, ఇదివరకు తీసుకొనియున్న వాటితో కలిపి బ్యాంకు చెల్లించిన మూలధనము మరియు దాని ఉచిత రిజర్వులు మొత్తానికి మించినప్పటికీ, డైరెక్టరుల బోర్డు భావించిన విధంగా, మరియు షరతుల మీద అప్పు తీసుకొనుటకు బ్యాంకు డైరెక్టరుల బోర్డుకు అధికారమివ్వ తీర్మానించటమైనది."

బోర్డు ఉత్తరువుతో

కె. రామచంద్రమూర్తి, జనరల్ మేనేజర్,

మచిలీపట్నం, 5-4-1956.

డి. ఎన్. 'షేర్' ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు సోమవారం 30 వ ఏప్రిల్ 1956 నుండి శనివారం 5 వ మే 1956 వరకూ రెండురోజులలో సహా మూసి ఉంచబడును. ఆ వ్యవధిలో ట్రాన్స్‌ఫరులు రిజిష్టరు చేయబడవు.

పురా:—కంపెనీ సమావేశానికి హాజరగుటకు, ఓటు చేయుటకు హక్కుగల ఏ సభ్యుడైనా, తమ ప్రతినిధిగా ఎవరినైనా తమకు బదులు హాజరగుటకు, ఓటుచేయుటకు నియమించుటకు హక్కు కలిగి ఉన్నారు. అలా నియమించిబడే ఆ ప్రతినిధి ఒక సభ్యుడై ఉండవలసిన అవసరంలేదు.

"కొన్ని వంగీముల నుంచి నాకును నా కనిష్ట సహోదరుడు జి. యస్. రామిరెడ్డికి యిట్టి వ్యవహారిక సంబంధములు లేవు. భూమి భవిష్యద్వ ర్తమానములందలి అతని చర్యలకును ప్రాతకోత వ్యవహారములకును నాకు ఏ మాత్రము బాధ్యతలేదని తెలియజేయుచున్నాను."

జి. వెంకటరెడ్డి, గోపాలపురము.

చేపల బావిలో విద్యార్థి మరణం

గద్వాలలో విషాద సంఘటన

గద్వాల, ఏప్రిల్ 8: ఉన్నత పాఠశాల విద్యార్థి డి. రామిరెడ్డి నిన్న హాస్టలు ఆవరణలోగల చేపల బావిలో ప్రమాదవశాత్తుపడి మరణించాడు.

ఇతను, కె. టి. రాములు, ఆనే మరో విద్యార్థి చేపల బావిలో ఈత కొట్టాలని దుమికారు. కాని రామిరెడ్డి తల బురదలో కూరుకుపోయింది. పైకి రాలేక అవస్థపడి ప్రాణాలు వదిలాడు. రాములుకు గాయాలు తగిలాయి.

సంతాప సూచకంగా మొన్న పాఠశాలకు సెలవు ప్రకటించారు. [గద్వాల రాణీగారి అంతఃపురాన్నే హాస్టలుగా గత సంవత్సరం మార్చారు. రాజ కుటుంబ సభ్యులకు యీ చేపల బావి జలక్రీడల నిమిత్తం ఉపయోగపడేది.] (స్వ. వి.)

దర్శి తాలూకాలో నీటి వసతి

కర్నూలు, ఏప్రిల్ 10: దర్శి తాలూకాలో దోర్నపువాగు నుంచి పాలకమూరు చెరువుకు ఉన్న కాలువను బాగు చేయించి, సముద్ధరించే పథకానికి అన్ని ఖర్చులతో సహా రు. 33170 అంచనాను ప్రభుత్వం ఆమోదించారు. చిన్న నీటిపారుదల సౌకర్య పథకంగా రెండవ పంచవర్ష ప్రణాళికలో దీన్ని అమలు చేస్తారు.

భారత ప్రభుత్వానికి ఆంధ్ర ప్రభుత్వం పంపించిన 1956-57 సంవత్సరం వ్యవసాయ సౌకర్యాల పథకాల్లో ఇది లేదు. అందువల్ల లోగడ కేంద్ర ప్రభుత్వానికి పంపించిన ఇంతకంటె చిన్న పథకానికి బదులుగా దీనిని అమలుచేసి అధికాహారోత్పత్తి పథకాలకింద సహాయ మివ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిస్తించుతారు.

లంకల కోడేరులో విద్యుద్దీపాలు

పాలకొల్లు, ఏప్రిల్ 10: లంకల కోడేరు గ్రామంలో విద్యుచ్ఛక్తి దీపాలకు ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ సభకు డా॥ ఎ. పి. గోపాలం అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు ప్రారంభోత్సవం చేస్తూ ప్రభుత్వం సాధించిన ఘనకార్యాలను ప్రస్తావించారు.

"ఆంధ్రరాష్ట్రం వచ్చింది; విశాలాంధ్రకూడా యేర్పడుతున్నది. ఇంతమాత్రంతో తృప్తిపడకూడదు. విశాలాంధ్రను వ్యవసాయకంగా పారిశ్రామికంగా అభివృద్ధిచేయాలి. విశాలాంధ్రలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకోవడానికి వెంటనే పూనుకోవాలి. గోదావరిలాంటి బ్రహ్మాండమైన నదీజలాల సద్వినియోగానికి వెంటనే ప్రయత్నాలు ప్రారంభించాలి" అని ఆయన అన్నారు.

"విల్లివాకం ఆంధ్రసంఘం"

విల్లివాకం, ఏప్రిల్ 11: విల్లివాకం ఆంధ్రసంఘం తెలుగు సంవత్సరాది ఉత్సవం శ్రీ కనకదుర్గ తెలుగు హైస్కూలు భవనంలో ఏప్రిల్ 12 న జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు సంగీతవిద్వాన్ "గానరత్న" శ్రీ కె. పి. వైద్యనాథంబృందం గానకచేరి చేస్తారు.

83 గ్గురు భూస్వాముల అరెస్టు

జయపూర్, ఏప్రిల్ 10: 144 సెక్షన్ నిబంధనలను ఉల్లంఘించిన నేరానికి మరి 83 గ్గురు భూస్వాములను పోలీసులు నేడు అరెస్టుచేశారు. అంటే వీరితో కలిపి ఈ నాలుగురోజులలో మొత్తం 3225 మంది అరెస్టయినారన్న మాట.

ఆకాశవాణి

శుక్రవారం, ఏప్రిల్ 13

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం 6-55 ప్రసారవిశేషాలు 7 తె వా. 7-15 మద్రాస్ నుండి 7-30 మద్రాసు వలె 8 ఆంగ్ల వా.

మ॥ 1 నుండి 1-30 ఏ వలె 1-40 హిందీ వా. 1-50 తె వా. 2 నుండి 2-10 హిందీలో కార్యక్రమం.

సా॥ 5-30 ముత్తయ్య భాగవతర్ కృతులు, నిలయ విద్వాంసుడు 5-45 సంగీతశిక్షణ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రామ॥ కార్యక్రమం 7 తె వా. 7-15 రంగుల రాట్నం 7-30 మద్రాసు వలె 9 ఆం వా. 9-15 చపలతి (రూపకం) వై. కె. రావు, 9-30 గీతమంజరి 9-50 గాంధీ దర్శ, జీవితవిశేషములు (ప్రసంగం) వెన్నెలకంటి రాఘవయ్య, 10 ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-51 స్వాగతం 6-55 కార్యక్రమవివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 త వా. 7-30 నాదస్వరం.

మ॥ 12-30 భాకురతు 1-30 (రి) 1-40 హిందీ వా. 1-50 (రి) 2 త వా 2-10 అచ్ఛి కవితా అనుభూతి (హిందీ ప్రసంగం) 2-40 వయొలిన్ 2-50 భారతియార్ పాటలు (స్టూ. రి.)

సా॥ 5 పాశ్చాత్యసంగీతం (రి) 5-30 శుద్ధానంద భారతి కృతులు, టి. వి. రత్నం 6-5 ప్రాంతీయ వా. 6-15 మారిముత్తుపి ళ్ళై కృతులు, చిదంబరం జయరామన్ 7-15 త వా. 7-30 నుండి 9 నటనాంజలి పాటలు 9-30 నుండి 10 టి. విశ్వనాథన్, వేణువు. కె. ఎస్. వెంకటరామయ్య, వయొలిన్ పళనిసుబ్రహ్మణ్యపిళ్లై, మృదంగం 11 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 ఉదయగానము 7-30 ఎ వలె 8 ఆంగ్ల వా.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వలె 1 (రి) 1-30 ఆంగ్ల వా 1-40 (రి) 1-50 తెలుగు వా 2 (రి) 2-10 ఎ వలె 2-45 పిల్లలకు (రి)

సా॥ 5-30 ఎ వలె 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆంగ్ల వా 6-5 ప్రాంతీయ వా 6-15 గ్రామ కార్యక్రమం 7 తెలుగు వా 7-15 రంగులరాట్నం 7-30 కె. బి. సుందరాంబాళ్. ఎం. ఎస్. గణేశన్‌పిళ్లై-వయొలిన్ టి. పి. నటరాజన్- మృదంగం అలంబాడి రామచంద్రన్-ఘటం 8-15 తమిళ గోష్ఠి 9 ఆంగ్ల వా 9-15 డాక్యుమెంటరీ చిత్రము (ఆంగ్లము ప్రసంగం) మేరీసెటన్ (స్టూ. రి.) 9-30 లలిత గీతావళి 10 ఎ వలె 11 ప్రసారసమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-50 సుప్రభాత్ 6-55 కార్యక్రమ వివరణ 7 తెలుగు వా 7-15 కె. ఎస్. గోదావరి 7-45 కన్నడ వా 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8-30 ఖయాల్ 8-45 ఘజల్.

మ॥ 12-30 (రి) 12-50 మరాఠీ వా 1 మహిళా సమాజం 1-45 నాదస్వరం (రి) 1-50 తెలుగు వా.

సా॥ 5-30 గీత్ ఘజల్ 5-45 హెచ్. కౌశికర్ తబ్లా 6 మరాఠీలో కార్యక్రమం 6-30 వాద్యసంగీత (రి) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ గీతావళి ఆర్. జానకీదేవి 7 తెలుగు వా. 7-15 గ్రామసీమ 7-45 మద్రాస్ వలె 9 ఆంగ్ల వా. 9-15 ఉర్దూ వా. 9-30 ఆర్. జానకీదేవి గీతావళి 9-45 హెచ్. కౌశికర్ తబ్లా 10 సంగీత నాటక (హిందీ) ఆర్. ఎం. గౌతమ్ 10-30 ప్రసారసమాప్తి.

* * *

శనివారం ఏప్రిల్ 14

విజయవాడ

ఉ॥ 7 తెలుగు వా. 7-15 బి వలె 7-30 బొమ్మరిల్లు 8 ఆంగ్ల వా.

మ॥ 1 వనితావాణి 1-30 ఎ వలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా.

సా॥ 5-30 అనిశెట్టి వెంకయ్య నాదస్వరం 6 స్థానిక ప్రకటనలు 6-15 ప్రాంతీయ వా. 6-15 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 నాటిక 7-30 కల్పలత (రి) 8 కొవ్వొలు సూర్యనారాయణ 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ) 8-40 అనిశెట్టి వెంకయ్య నాదస్వరం 9 ఆంగ్ల వా. 9-15 ఆంధ్రరాష్ట్రాభివృద్ధి ప్రణాళికలు (ఆంగ్ల ప్రసంగం) 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం కేరళ దేశపు సంగీతం (ఢిల్లీ) 11 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 7 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా. 7-30 టి.కె. రామస్వామి అయ్యంగార్ కృతులు.

మ॥ 1 మహిళామండలి 1-30 (రి) 1-40 హిందీ వా. 1-50 (రి) 2 తమిళ వా. 2-10 వి వలె 2-15 ఎస్. వి. యశోధర 2-45 (రి)

సా॥ 5 పాశ్చాత్య సంగీతము (రి) 5-30 వేదనాయకంపిళ్లై కృతులు — జానమ్మ డేవిడ్ 6-05 ప్రాంతీయ వా. 6-15 టి. జయమ్మాళ్, టి. బాలసరస్వతి — విశ్వనాథన్ — వేణువు, రంగనాథన్ - మృదంగం 7-15 తమిళ వా. 7-35 ఎం. ఎం. దండపాణిదేశికర్. తిరుచి బాలసుబ్బరాయులు-వయొలిన్ మద్రాస్ కణ్ణన్-మృదంగం 8-40 తమిళ ప్రసంగం 8-55 విరామసంగీతం 9 కథా కాలక్షేపం 10 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగు వా. 7-15 ఉదయగానము (రి) 7-30 పిల్లలకు (విజయవాడనుండి రిలే) 8 ఆంగ్ల వా.

మ॥ 1 గీతమాలిక 1-30 ఆంగ్ల వా. 1-40 (రి) 1-50 తెలుగు వా. 2 వీణ 2-10 తమిళ నాటిక.

సా॥ 5 పిల్లలకు (ఎం) 5-30 ఎ వలె 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆంగ్ల వా. 6-10 ప్రాంతీయ వా. 6-15 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 నాటిక 7-30 ఎ వలె 8 రేడియోన్యూస్ రీల్ (ఢిల్లీ) 8-40 రెండవ ప్రణాళిక పారిశ్రామికాభివృద్ధి (ప్రసంగం) 8-55 విరామసంగీతం 9 ఆంగ్ల వా. 9-15 విజయవాడ వలె 9-30 ఢిల్లీ వలె 11 ప్రసారసమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగు వా. 7-15 ఎం. ఎస్. మహాదేవన్ 7-45 కన్నడ వా. 8 ఆంగ్ల వా. 8-15 హిందీ వా. 8-30 ఘజల్ 8-45 భజన్.

మ॥ 12-30 (రి) 12-50 మరాఠీ వా. 1 వి. మలయప్పన్ 1-30 వాద్య వైవిధ్యం (రి) 1-50 తెలుగు వా.

సా॥ 5-30 గీతావళి 5-45 ఎం.ఎస్. మహాదేవన్ 6 కన్నడమున కార్యక్రమం 6-20 భావతరంగ (రి) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ 7 తెలుగు వా. 7-15 గ్రామసీమ 7-55 ఘజల్ 8 శాంతివచనము: ఆశోకునినుండి గాంధీజీ వరకు (ఆంగ్లమున ప్రసంగం) 8-15 భజన్ 8-30 ఘజల్ 9 ఆంగ్ల వా. 9-15 ఉర్దూ వా. 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం కేరళ దేశపు సంగీతం 11 ప్రసార సమాప్తి.

రాష్ట్ర వార్తలు

చీరాల

ఆర్యవైశ్య యువజనసంఘం 17 వ వార్షికోత్సవం యీనెల 1 న శ్రీ జేవతి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. సరస్వతీపూజ, నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడు-శ్రీ పొట్టి వీరయ్య శ్రేష్ఠి, ఉపాధ్యక్షుడు—శ్రీ శ్రీరాం సుబ్బారావు, కార్యదర్శి—శ్రీ ముద్దు సుబ్బారావు, సహాయ కార్యదర్శి—శ్రీ గుంటూరు రామమూర్తి, కోశాధికారి—శ్రీ కోత్త రామకృష్ణయ్యగుప్త. సాయంత్రం శ్రీ అలివేటి వెంకయ్య నాగస్వరం కచేరిచేశారు. శ్రీ జేవతి సుబ్బారావు పత్రికా ప్రదర్శనను ప్రారంభించేశారు. శ్రీమతి కోడూరి లీలావతి దేవి, శ్రీ వనమా వెంకటరమణ గుప్తలకు పండిత సన్మానం జరిగింది. గ్రిసత్యనారాయణగుప్త శ్రీ భృగుమల్లి రఘునాయకగుప్త ప్రసంగించారు. అధ్యక్షులు గ్రంథాలయ భవననిర్మాణంలో యువకుల కృషిని ప్రశంసించారు. నాదస్వర విద్వాంసునికి రజతపాత్ర బహూకరించారు. భవన నిర్మాతలకు నూతన వస్త్రాలు బహూకరించారు.

తిరుపతి

ఉద్యోగుల క్లబ్ ఒకటి యిటీవల ఏర్పాటయింది. అధ్యక్షుడు, శ్రీ బి. రామిరెడ్డి, ఉపాధ్యక్షులు; శ్రీ కె. శ్రీరాములునాయుడు, కార్యదర్శి; శ్రీ యం. వి. సుబ్బారాయుడు, మరి కొందరు సభ్యులు.

వెగేశ్వరపురం

జిల్లా కలెక్టరు శ్రీ యం. పి. పాయ్ హైస్కూలు భవనం సందర్శించారు. గ్రంథాలయ భవనంవద్ద జరిగిన సభలో గ్రామాభ్యుదయ ప్రణాళిక వివరించారు. అన్న దేవర పేటకు రోడ్డువేయాలని గ్రామస్థులు కోరారు. ప్రజాసహకారం వుంటే సరవేరగలదని శ్రీ పాయ్ సమాధానమిచ్చారు.

పాలకొండ

బోర్డు ఉన్నత పాఠశాల ఎ. సి. సి. (సహాయ యువకదళం) విద్యార్థులు పతాకవందనంచేసి ప్రణాళికా వారోత్సవం ప్రారంభించారు. తహశీల్దారు శ్రీ ప్రకాశరెడ్డి వందనం స్వీకరించారు. తదనంతరం ఏ. సి. సి. విద్యార్థులు, ఎ. సి. సి. ఉపాధ్యాయులు పురవీథులలో వినాయపాలతో ఊరేగింపుచేశారు.

సిరిపురం

మధిర తాలూకా సిరిపురంలోని పాఠశాలను సీనియర్ ప్రాథమిక పాఠశాలగా మార్చుతూ ప్రభుత్వం రు 4000 మంజూరు చేసినందుకు కృతజ్ఞత తెల్పుతూ మాధ్యమిక పాఠశాల విద్యార్థుల సంఘంవారు శ్రీ వనమా లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు. కమ్మవారి గ్రామరాసినుంచి 5 ఎకరాల మెట్ట విరాళమివ్వాలని నిశ్చయించారు. పాకలను కూడా నిర్మించాలని నిశ్చయించారు. హైస్కూలు శిక్షణ నిమిత్తం రెడ్డివారి గ్రామరాసి నుంచి 4 ఎకరాల యివ్వాలని ఏటా వేయిరూపాయల వంతున మూడేళ్లు వ్యయం భరించాలని తీర్మానించారు.

మాచర్ల

పల్నాడు తాలూకా ఆయుర్వేద వైద్యమండలికి గత నెల 25 న శ్రీ లింగం శివయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కవిరాజ మోహన్ ప్రారంభం చేశారు. శ్రీ యం. ఎ. సుభాన్ సాహెబ్ పతాకోత్సవం జరిపేశారు. సుధాన్యాం సభకు శ్రీ పిన్నెని నరసింహకవి అధ్యక్షత వహించారు. శ్రీ హనుమాచార్యులు, శ్రీ పి. ఓబులాచార్యులు, శ్రీ యస్. రామచంద్రకవి, శ్రీ అప్పంరాజు, శ్రీ చినలింగాచార్యులు, శ్రీ నారాయణ కృష్ణమూర్తి, శ్రీసుబ్రమణ్యం, ప్రసంగించారు. కార్యవర్గమును ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు- శ్రీ లింగం శివయ్య, ఉపాధ్యక్షుడు-శ్రీ యస్. సీతారామశాస్త్రి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఓబులాచార్యులు, సహాయ కార్యదర్శి-శ్రీ బసవలింగయ్య.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

గ్రంధాలయ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఏప్రిల్ 10: 1956 ఫిబ్రవరిలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన జరిగిన గ్రంథాలయాల నిర్వహణాధికారుల (సర్టిఫికేట్ పత్రాల) పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థుల రిజిష్టరు నంబర్లివి:

1 2 5 7 10 11 15 16 19 21 23 25 26 32 33 34 36 37 38 39 42 44 46 47 49 51 54 55 56 57.

ఈ క్రింది నంబర్ల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

3 4 8 12 13 14 18 20 22 24 27 28 31 35 40 41 45 48.

రాయఘడ్

శ్రీ విలగపూడి రామకృష్ణ షష్టిపూర్తి వుత్సవ సందర్భంలో పందవార మిల్లు కార్మిక సంఘం యీనెల 5 న సన్మాన సభ జరిపింది. శ్రీ కె. యస్. శాస్త్రి మాట్లాడుతూ కార్మికుల స్థితిగతుల అభివృద్ధికి శ్రీ రామకృష్ణ చేస్తున్న కృషిని ప్రశంసించారు.



ప్రపంచం నిత్యోత్సవాలతో, మంగళ వాద్యాలతో, ధనసమృద్ధిచే విరాజిల్లును

ఈతిబాధలు తప్పకపోయినా ప్రజలకు ఆహార కొరత వుండదు

"దుర్ముఖ" పంచాంగశ్రవణం

"కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ"

చిత్రకారుడు: వెల్లటూరి పూర్ణానందశర్మ.

దుర్ముఖి సంవత్సర ఫలములు

మీ	వృ	కుం	మ	మీ	వృ	కుం	మ
	ల. శు. శ	బు	ర. చం		ల	శు. శ	ర. చం బు
గు ఉదయ	జగల్లగ్నము			గు ఉదయ	నిరయన సౌర వర్షలగ్నము		
ప్లూ			కు	ప్లూ			కు
	కె	కే రా			కె	కే. రా	

జగల్లగ్నమునకు శుక్రసంబంధము మంచిదైనను, శని రాహు దృష్టి, కేతు సంబంధము, వర్షలగ్నాధిపతికి రవి సంబంధము గలవు. వీటిచే కష్టపరంపరగలుగుచున్నను వర్షలగ్నాధిపతికి లాభస్థితిచే సర్వజనానము శుభముగ నుండును. జగల్లగ్నమునకు భాగ్యరాజ్యాధిపతియగు శనియొక్క దృష్టి, లాభమున రవిచంద్రులు, లగ్నాధిపతికి లగ్నస్థితి, వర్షలగ్నమునకు రాజ్యాధిపతియగు గురునకు ధనస్థితి, వీటింబట్టి పరిపాలనమున లాభప్రదమగు ప్రయత్నములు ఫలించి పురోభివృద్ధిని గలుగచేయు ఉద్యములతో గూడియుండును. కాని జగల్లగ్న భాగ్యరాజ్యాధిపతికి రాహుసంబంధము, భాగ్యమున కుజస్థితి, వర్షలగ్నభాగ్యాధిపతికి రాహుసంబంధము, వక్రస్థితి. జగల్లగ్నధనాధిపతికి వ్యయస్థితి. వర్షలగ్నధనాధిపతికి లాభస్థితి యైనను రవి సంబంధమున్న గలుగుటవలన ఆదాయమునకు మించి వ్యయమగుటయు ప్రపంచమునకు విశ్రాంతి లేకపోవుటయు సంభవించును. మరియు గోధుమలు మినుములు ఆవాలును విశేషముగ ధరగలిగి దుర్లభము లగు ననియును, ధాన్యము వస్త్రజాతులును కొంతకాలము వృద్ధి చెందునవియును ధరగలిగియుండు ననియును తోచుచున్నది. వత్సరాంత్యకాలమున శనికి వృశ్చికాంత సంచారము, జ్యేష్ఠయందుండగా వక్రము, సంవత్సరమంతయు శనిరాహు సంబంధము ఇత్యాది కారణములచే యవనదేశములందు రాజకీయ కల్లోలములు గలుగవచ్చును, అని శాస్త్రము. రోహిణి మృగశిర కార్తెలందు తొలకరివానలు బాగుగ కురియును. భాద్రపదాశ్వయుజములలో మంచివర్షములు గాలితో జేరి మండటను. మరియు తప్పును. ప్రతిమాసమందును వేర్వేరుగ వర్షములును ధరలును వివరముగ వ్రాయబడినవి. రెండు లగ్నములందును దశమాధిపతికి పాప సంబంధము గలుగుటచే వైదికధర్మములకు విశేషముగ హానిగల్గును. సంవత్సరమునకు తుదికాలమున దుర్భిక్షపీడయు గలుగునట్లు తోచుచున్నది. ప్రపంచమునకు ఈతిబాధలను గ్రహకూటములవలన గలుగునట్లున్నది గాని జగల్లగ్నాధిపతికి లగ్నస్థితి వర్షలగ్నాధిపతికి లాభస్థితియు నుండుటచే విశేషపీడ లేక సామాన్యముగ జనులు సౌఖ్యముల నందగలరు.

సర్వేషాం సమస్త శుభాని భవన్తు శ్రీః శ్రీః శ్రీః

చంద్రగ్రహణము

ది 24 మే 1956 సం.

దుర్ముఖనామ సం॥ వైశాఖ శు. పూర్ణిమా గు. కే చంద్రగ్రహణం. రాహుగ్రస్తః. పింగలవర్ణః. కించిన్న్యూన సర్వగ్రాస మూర్ధ్వస్తమయాదిః.

స్పర్శ కాలః	౨-౬	గం 19-19
మధ్య కాలః	౬-౨౨	గం 21-18
శుద్ధ మోక్ష కాలః	౧౦-౩౮	గం 22-44
ఆద్యంతపుణ్యకాలః	౮-౩౨	గం 3.25

దక్షిణగోలః. సవ్యగ్రహణం ఈశాన్యదిక్స్పర్శః. వాయవ్యదిఙ్మోక్షః.

నిత్యభోజన ప్రత్యాబ్దికాదికము:— ఈ గ్రహణము రాత్రి ప్రథమయామమున సంభవించును గావున నిర్ణోజన నరిగిన ప్రత్యాబ్దికమున్ను నిత్య భోజనమున్ను పగలు 9 గంటలకు లోపు కాలమున నాచరింపవలెను.

సూర్యగ్రహణము (2 డిశంబరు 1956)

దుర్ముఖ సంవత్సర కార్తి బ. అమా ఆ. కే చూడామణి నామక సూర్యగ్రహణం. రాహుగ్రస్తః కృష్ణవర్ణః అంగరాధిక 1/8 గ్రాసః. సూర్యోదయాదిః.

స్పర్శ కాలః	౧౯-౪౩	గం 13-48
మధ్య కాలః	౨౦-౧౯	గం 14-24
మోక్ష కాలః	౨౧-౪౩	గం 15- 2
ఆద్యంత పుణ్యకాలః	౧-౫౫	గం 1-14

ఉత్తరగోలః సవ్యగ్రహణం. ఉత్తర వాయవ్య మధ్యే స్పర్శః. ఈశాన్యదిశి మోక్షః.

నిత్య భోజన ప్రత్యాబ్దికాదికము:— ఈ గ్రహణమున మోక్షానంతరము స్నానము చేసి నిత్యభోజన ప్రత్యాబ్ది కాదికము జరిగించుకొనవలెను.

దుర్ముఖ సంవత్సర ఫలము

దుర్ముఖాబ్దే విరోగాస్స్యుః ప్రచురాన్నాశ్చ సేతయః ।
రాజానస్స ప్రజాస్తుష్టా నిస్స్వాస్స్యుర్ద్విజసత్తమాః ॥

తా॥ దుర్ముఖసంవత్సరమున ప్రజలు ఆరోగ్యము అన్న సమృద్ధియు గలిగియుందురుగాని ఈతిబాధలు హెచ్చగును. ప్రజలు పాలకులును సంతసముతో నుందురు. ఉత్తమబ్రాహ్మణులు దరిద్రు లయ్యెదరు.

శార్వ పృత్యయూనాబ్దఫలం॥ ధరణీజలసంపూర్ణా సర్వసస్య ఫలాన్వితా। మిత్ర సంప్రీతి రన్యోన్యం సౌమ్యాబ్దే సుఖినో జనాః॥ ఫాల్గునాబ్ద ఫలం॥ ఫాల్గునవర్షే విందాత్యల్పచిత్కృచి క్షేమవృష్టి సస్యాని। దౌర్భాగ్యం ప్రమదానాం ప్రబలాశ్చోరా నృపాశ్చోగ్రాః॥

తా॥ శార్వ పృత్యయూనముచే సౌమ్యసంవత్సరము గావున నిందు నదీ తటాకాదులు నిండునట్లు మంచివర్షములు గలుగును. సర్వ సస్యములు సర్వఫలవృక్షములును ఫలించును. ప్రజలు సుఖింతురు. మిత్రులకు పరస్పర ప్రేమ వృద్ధియగును. ఫాల్గునాబ్ద మగుటచే వర్షములు సస్యములు ఆరోగ్యము ఒక్కొకచో బాగుగనుండును. స్త్రీలకు దుస్థితి గలుగును, చోరభయము హెచ్చగును. పరిపాలనము భయంకరముగ నుండును.

రాజాదినిర్ణయము

రాజాగురుః	గణకః కుజః	గ్రామనాయక స్సూర్యః
మంత్రీశుక్రః	గ్రామపాలకో గురుః	వస్త్రాధిపతిః కుజః
సేనాధిపతిర్గురుః	దైవజ్ఞో గురుః	రత్నాధిపతిర్గురుః
సస్యాధీశశ్చంద్రః	రాష్ట్రాధీశో గురుః	వృక్షాణామధిపతి శ్శనిః
ధాన్యాధీశశ్శనిః	సర్వ దేశోద్యోగ పతిశ్శుక్రః	జంగమాధిపతిస్సూర్యః
అర్ఘాధిపతిర్గురుః	అశ్వాధిపతిశ్శుక్రః	సర్పాధిపతిః కుజః
మేఘాధిపతిర్గురుః	గజాధిపతి శ్చంద్రః	మృగాణామధిపతి ర్గురుః
రసాధిపతిః కుజః	పశూనామధిపతిర్గురుః	సభాధిపతి ర్గురుః
నీరసాధిపతిస్సూర్యః	దేవాధీశశ్చంద్రః	స్త్రీణామధిపతిర్గురుః
పురోహితః చంద్రః	నరాణామధిపతిర్గురుః	
పరీక్షక స్సూర్యః		

గురుడు:— రాజును, సేనాధిపతియు, అర్ఘాధిపతియు, మేఘాధిపతియు నయ్యెను. మరియు గ్రామపాలకుడును దైవజ్ఞుడును రాష్ట్రాధిపతియు, పశువుల కధిపతియు మనుష్యుల కధిపతియు రత్నాధిపతియు మృగాధిపతియు సభాధిపతియు స్త్రీల కధిపతియు నయ్యెను.

శుక్రుడు:— మంత్రియయ్యెను, మరియు సర్వదేశోద్యోగ పతియు అశ్వాధిపతియు నయ్యెను.

చంద్రుడు:— సస్యాధిపతి యయ్యెను. మరియు పురోహితుడును గజాధిపతియు దేవాధిపతియు నయ్యెను.

శని:— ధాన్యాధిపతి. మరియు వృక్షాధిపతియయ్యెను.

కుజుడు:— రసాధిపతి యయ్యెను. మరియు గణకుడును, వస్త్రాధిపతియు, సర్పాధిపతియు నయ్యెను.

సూర్యుడు:— నీరసాధిపతి. మరియు పరీక్షకుడును గ్రామ నాయకుడును, జంగమాధిపతియు నయ్యెను.

రాజు గురుడు, ఫలము.

ద్విజాతయః కర్మరతా స్స్వధర్మే స్స్వధ్వరగా నీతి విదో నరేంద్రాః। సుభిక్ష మారోగ్యసుఖే ప్రజానాం సువృష్టి రబ్దాధిపతౌ సురేజ్యే॥

తా॥ బ్రాహ్మణులు తమ కర్మలను ధర్మానసక్తిచే చేయుదురు, నీతివేత్తలగు పాలకులు మంచి మార్గమున పాలింతురు. ప్రజలకు ఆరోగ్యము, సుఖము, సువృష్టి, సుభిక్షము గలుగును.

మంత్రి శుక్రుడు, ఫలము

స్త్రీపుంసయో స్సదా ప్రీతిః ఫలితా స్సస్యజాతయః।
భవన్తి గావ స్సుదుఘా భృగుపుత్రే తు మంత్రిణి॥

తా॥ దంపతుల కన్యోన్య ప్రీతి హెచ్చగును. సస్యజాతులన్నియు ఫలించును. గోవులకు క్షీరసమృద్ధి గలుగును.

సేనాధిపతి గురుడు, ఫలము

నృపాస్సదా సద్విధి సంప్రవృత్తా విప్రా స్సదా వేదవిధి ప్రవృత్తాః।
జనాస్సదా సంభృతసర్వవృత్తా [illegible] సేనాపతౌ సురమంత్రిణశ్చ॥

తా॥ పాలకులు మంచిపనుల [illegible] బ్రాహ్మణులు వైదిక కర్మలందును ప్రజలు ధర్మయుక్తమైన కార్యములందును ప్రవర్తింతురు.

సస్యాధిపతి చంద్రుడు, ఫలము

జలధాన్యాని సర్వాణి స్థలధాన్యానియాని చ।
వృక్షజాతిస్సు ఫలితా చంద్రే సస్యాధిపే సతి॥

తా॥ పల్లపు పైరులును మెట్టపైరులును, ఫలవృక్షములు బాగుగ ఫలించును.

ధాన్యాధిపతి శని, ఫలము

కృష్ణధాన్యాని సర్వాణి సూక్ష్మధాన్యానియాని చ।
కృష్ణభూమి స్సుఫలితా ధాన్యాధిపే శనైశ్చరే॥

తా॥ నల్లధాన్యములు చోళ్లు మొదలగు సూక్ష్మధాన్యములును నల్లనేలయు బాగుగ ఫలించును.

అర్ఘాధిపతి గురుడు, ఫలము

సువృష్టిభిర్ధాన్యధనైర్విరాజితా భూమిః క్షపోయజ్ఞ సహైర్మ హీసురైః। నిత్యోత్సవైర్మంగలతూర్య నిస్వనై ర్దఘాధిపే దేవగురౌ చ శశ్వత్॥

తా॥ బ్రాహ్మణులు మహాక్రతువులం దాసక్తిగలిగియుందురు. సువృష్టి, మంచి పంటలు, ప్రపంచమంతటను ధనసమృద్ధిచే నిత్యము ఉత్సవములును మంగళవాద్యములను నిండియుండును.

మేఘాధిపతి గురుడు, ఫలము

సస్యార్ఘ వృష్టిభి స్తుష్టా భవేద్ధాత్రీ నిరంతరం।
నీతిరోగభయా స్సర్వే మేఘాధిశే బృహస్పతౌ॥

తా॥ ప్రజలకు రోగభయములు పోవును. సువృష్టి సస్యవృద్ధి సుభిక్షము కల్గి ప్రజలు సంతోషములో నుందురు.

రసాధిపతి కుజుడు, ఫలము

తేనకోలవణం సర్పి స్తైలబెల్లగుడాదయః।
యాంతి మూల్యాధిక్యతాం సర్వే భౌమో యది రసాధిపః॥

తా॥ తేనె మూగ సూపులు తెల్లదు ఉత్తరీలక్ర బెంద లగు రసవస్తువులు ధరగలవి యగును.

నీరసాధిపతి సూర్యుడు, ఫలము

మణి రక్తగంధముక్తా తామ్రసువర్ణాది ధాతువర్ధత్వం।
దినపతౌ నీరసపే రాష్ట్రేషు భో జనవినాశకృత్॥

తా॥ కెంపులు రక్తచందనము ముత్యములు బంగారము రాగి మొదలగు ధాతువులును సులభము లగును. రాజ్యములందు సంక్షోభము జననాశము గలుగును.

పురోహితాద్యధిపతి, ఫలము

క్రూరగ్రహఫలం క్రూరం శుభగ్రహఫలం శుభం।
పురోహితాది సర్వేషాం భవేదేవ సముద్భవం॥

తా॥ ఇక్కడ పురోహితాద్యధిపతులు క్రూరగ్రహములగుచో చెడ్డఫలము. శుభగ్రహములగుచో మంచిఫలము అగును. (రవి-కుజ-శనులు, పాపయుతి బుధుడు క్షీణచంద్రుడు పాపులు)

మేఘాదినిర్ణయము, ఫలము

పుష్కరమను మేఘము—అల్పవర్షము। ఈశాన్య దిక్కున మేఘోత్పత్తి। చతుర్దశపక్షమున సంవర్తమను మేఘము - ఉత్తరపు వానలు। సువహమను వాయువు—ఎల్లప్పుడును వానలు। నిశ్చలయను మెరుపు—ధరలు అధికము లగును। స్థలిత మను ఉరుము—సువృష్టి। క్షీరసముద్రము—సువృష్టి। అనంతు డను శేషుడు భూమిని వహించును। భూమియందంతటను సమస్తవస్తువులును సమృద్ధిగలిగియుండుటచే జనులు సుఖముగ నుందురు.

జ్యేష్ఠ శు పంచమీ బుధవారమున (13-6-1956 సం)

సావన వర్షారంభము

వర్షాధిపతౌ సౌమ్యే వర్షం స్యా న్మధ్యమంలోకే।
వాయూద్ధూతాజలదా స్సస్యం స్యాన్మధ్యమం తస్మాత్॥

తా॥ మేఘములు గాలిచేకొట్టుబడి మధ్యవృష్టిగలుగుటచే మధ్యమమైన పంటలు గలుగును.

పశుపాలకాది నిర్ణయము - ఫలము

పశుపాలకుడును గోష్ఠ బహిష్కారకారకుడును శ్రీకృష్ణుడు. గోష్ఠాగారప్రాపకుడు యముడు. శ్రీకృష్ణాధిపత్యముచే సుభిక్షము, పశువృద్ధి, సస్యవృద్ధి, పశువులకు క్షీరసమృద్ధియు గలుగును. యమాధిపత్యముచే సస్యహాని దుర్భిక్షము, అల్పవృష్టి, పశువులకు క్షీరహాని, పశుపీడయు గలుగును.

వర్ష పరిమాణము

నాలుగు ఆఢక (కుంచ)ములు వర్షము—మధ్యవృష్టి। "అబ్ధౌ భాగాన్సముద్రేషు పర్వతేషు తథా దశ। త్రిభాగాద్భువి పర్జన్య శ్చైవం వర్షతి చ త్రిధా॥" సముద్రము లందనిమిదిభాగములును పర్వతములందు తొమ్మిది భాగములును భూమియందు మూడుభాగములును వర్షించును.

ఆఢకప్రమాణము — షష్టియోజన విస్తీర్ణం శతయోజన మున్నతం। ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే॥

ఆఢకస్థితి— వత్సరాది ప్ర॥ కార్తిక శు. సప్తమీ శు. ప్ర॥ గోపబాలుని హస్తమందును, అటనుండి మాఘ బ. ద్వితీయా శ. ప్ర॥ గోపయువకుని హస్తమందును, అటనుండి వత్సరాంత ప్ర॥ వృద్ధ గోపుని హస్తమందును, ఆఢకముండును. గోపుని హస్తమగుటచే సుభిక్షము ఆరోగ్యము సంపత్తు గలుగును. బాల్యవయస్సగుచో వర్షములు తక్కువయగును. యౌవనవయస్సగుచో సువృష్టి, వృద్ధవయస్సగుచో సుభిక్షము గలుగును.

వర్షధాన్యాది ప్రమాణములు (వింశోపకములు)

వర్షం ౧౬ ధాన్యం ౧౩ శీతం ౧౧ తృణం ౧౯ ఉష్ణం ౧౩ మారుతః ౬ ప్రజావృ ౧౫ నాశః ౧౫ రాజవిగ్రహం ౧౧. వ్యాధయః ౯ ఉపశమనం ౧౩ ఆచారః ౬ అనాచారః ౧౩ మరణాని ౧౯ జనానాని ౧౧ దేశోపప్లవః ౯ దేశస్వాస్థ్యం ౧౬ చోరభయం ౨౧ నా ౫ అగ్నిభయం ౫ నా ౬ మృగోపద్రవః ౧౩ నా ౬ కీటభయం ౬ నా ౧౫ శలభ వృ ౩ నా ౧౧ మశక వృ ౬ నా ౬ మత్కుణవృ ౧౧ నా ౩ వృశ్చిక వృ ౧౧ నా ౧౧ వ్యాఘ్ర వృ ౩ నా ౬ సర్ప వృ ౫ నా ౬ సూక వృ ౯ నా ౭ పిక వృ ౮ నా ౫ కుక్కుట వృ ౮ నా ౮ మగ వృ ౪ నా ౬ గో వృ ౬ నా ౪ మహిష వృ ౨ నా ౬ మృగ వృ ౩ నా ౩ భాగ వృ ౫ నా ౫ అశ్వ వృ ౬ నా ౫ ద్విదజ వృ ౧౧ నా ౧౯ వ్రీహి వృ ౧౨ శాలి వృ ౧౮ కులుత్థ వృ ౧౪ తిల వృ ౧౨ మాష వృ ౬ ముద్గవృ ౧౨ సర్షప వృ ౧౦ చణక వృ ౧౬ ఆఢక వృ ౧౦ గోధూమ వృ ౧౭ కోద్రవ వృ ౧౦ ప్రియంగు వృ ౧౬ యావనాళ వృ ౧౭ శ్యామాక వృ ౧౨ రాజమాష వృ ౪ నీవార వృ ౧౬ శింబిధాన్య వృ ౧౨.

రవిచార ఫలము.

చైత్ర శు. తృతీయా శు. మేషేర్కః ౧౧-౫౪॥ తృతీయా—సుభిక్షము। శుక్రవారము—సస్య వృద్ధి। కృత్తిక - సువృష్టి। ఆయుష్మాన్-సుఖము। తైతిల-సువృష్టి। మిథునలగ్నము - వాయుపీడ। ధరణ్యాది మండలము-సస్య వృద్ధి। పూర్వాహ్ణము—వర్షములు తగ్గును। పగలు—దుర్భిక్షము, కలహములు హెచ్చగును.

ఆర్ద్రాప్రవేశము:— జ్యేష్ఠ శు త్రయో. గు. ఆర్ద్రాం౧ర్కః చతుర్దశి అనావృష్టి। గురువారము- ధరలు తగ్గును। అనూరాధ - జనులకు శుభము। సాధ్యయో-శుభము। గర-దుర్భిక్షము కన్యాలగ్నము- మధ్యవృష్టి। పగలు-అనావృష్టి సస్యహాని। స్వాత్యాదిత్రయము- సుభిక్షము, ఆరోగ్యము, తత్కాల లగ్నబలముచే మధ్యమఫలము.

చంద్రచార ఫలము.

జ్యేష్ఠ శు. ప్రతిపత్తు శనివారమున—అనావృష్టి సస్యహాని దుర్భిక్షము ప్రభుత్వమునకు పరాభవము. ఆషాఢ శు. పంచమి గురువారము-సుభిక్షము, ఆరోగ్యము। ఆషాఢ శుక్లమున స్వాతినవమి నాడయ్యెను. భూమియందు చల్లిన విత్తనములుగూడ ఎగిరిపోవునట్లు గాలి వీచును. ఆషాఢ బహుళమున రోహిణితో దశమి గలియుటచే సర్వసస్య సమృద్ధి. ఏకాదశి గలియుటచే మధ్యమము.

మరియు జ్యేష్ఠమున ౫ శనివారములును ౫ ఆదివారములును, శ్రావణమున ౫ మంగళవారములు, కార్తికమున ౫ శనివారములు, ౫ ఆదివారములు, మార్గశిరమున ౫ మంగళవారములు ఫాల్గునమున ౫ శనివారములును ౫ ఆదివారములును నైనవి.

శనివారము లైదగుచో జననాశము, దుర్భిక్షము, భూకంపము మొదలగు ఉపద్రవములు గలుగును. ఆదివారము లైదగుచో దుర్భిక్షము. మంగళవారము లైదగుచో యుద్ధభయము, గలుగును.

సౌరార్ఘ్యములు

మేష, మిథున, సింహ, కన్యా, తులా, వృశ్చిక, మకర, మీనమాసములందు యావనాళయూలక సంకుమ హింగు కాంస్యతైలరంప గోధుమకర్పూరాదులు శీఘ్రార్ఘములగును। ధాన్యాజ్యచణక వస్త్ర కర్పూర లవణ తామ్ర మరిల్ల లవంగ పుష్ప సీసాదు లత్యర్ఘములగును। సువర్ణ రజత కార్పాస మాష ముద్గ మరిచ నాగవల్లీదళ తిలజీర జాజి పిప్పలి కట్టా వికోయస త్రికంకణ క్రముక శర్కరాదులు సమర్ఘములగును। వృషభ కర్కాట ధనుర్మాసములందు— యావనాళాదు లత్యర్ఘములగును। ధాన్యాదులు సమర్ఘములగును। సువర్ణాదులు శీఘ్రార్ఘములగును। కుంభమాసమున—యావనాళాదులు సమర్ఘములగును। ధాన్యాదులు శీఘ్రార్ఘములగును। సువర్ణాదు లత్యర్ఘములగును.

చాంద్రార్ఘములు

చైత్ర, వైశాఖ, ఆషాఢ, శ్రావణ, ఆశ్వయుజ,మాఘ, ఫాల్గున మాసములందు—యావనాళాదులు శీఘ్రార్ఘములగును। ధాన్యాదు లత్యర్ఘములగును। సువర్ణాదులు సమర్ఘములగును। జ్యేష్ఠ మార్గశిరములందు—యావనాళాదు లత్యర్ఘములగును। ధాన్యాదులు సమర్ఘములగును। సువర్ణాదులు శీఘ్రార్ఘములగును। భాద్రపద కార్తిక పౌష మాసములందు—యావనాళాదులు సమర్ఘములగును। ధాన్యాదులు శీఘ్రార్ఘములగును। సువర్ణాదు లత్యర్ఘములగును.

మౌఢ్య నిర్ణయము

జ్యేష్ఠ శు. దశమీ ఆ. (17-6-1956) ప్ర॥ జ్యేష్ఠ బ చతుర్థి బు. (27-6-1956) పర్యంతం శుక్ర మౌఢ్యము॥ శ్రావణ శు త్రయో ఆ (19-8-56) ప్ర॥ భాద్రపద శు త్రయో. మం. (18-9-56) పర్యంతం గురుమౌఢ్యము. ఫాల్గున శు ప్రతిపత్ శ (2-3-1957) ప్ర॥ హేమలంబ సం॥ వైశాఖ శు సప్తమీ ప్రాంతి పర్యంతం తిరుగ శుక్ర మౌఢ్యము. వైశాఖ శు త్రయో మం ప్ర॥ శ్రావణ బ చతుర్థీ శ ప్ర॥ మఘాది పంచపాదములందు గురుసంచారము.

మకరసంక్రాంతి పురుషలక్షణము

అష్టకర్ణో విశాలాక్షో లంబభ్రూ ర్దీర్ఘ నాసికః। అష్టబాహు శ్చతుర్వక్త్రి స్సంక్రాన్తి పురుషస్స్మృతః॥ శతయోజన మౌన్నత్యం విస్తీర్ణం ద్వాదశస్మృతం। ఏవం రూపం హి విజ్ఞేయం సంక్రాంతి పురుషాకృతేః॥

ఈ సంక్రాన్తి పురుషునకు ఘోరుడని పేరు- శూద్రుల కరిష్టము। అగరు జలము చే స్నానము - శుభము। ప్రియంగు (కొర్ర) ధాన్యము అక్షతలు - ఆ ధాన్యము వశించును। చిత్రవర్ణమైన వస్త్రము -శుభము। కుంకుమ గంధము-యుద్ధము। బొగడ పూవును ధరించును-కీర్తి వృద్ధి। రజతాభరణము - రతిజనాశము। తామ్ర పాత్రయందు భక్ష్యము భుజించును - లోహాది నాశనము। స్ఫోటక భయము, మామిడిపండు - ప్రజలకు సుఖము। వరాహ వాహనము - మహిష నాశనము। శక్తి ఆయుధము - స్వల్ప యుద్ధములు - పచ్చని గొడుగు-పచ్చని వస్తువులు వశించును. తెల్లని పద్మమును ధరించును- శుభమగును। ఉత్తర దిక్కుకు ప్రయాణము-ఉత్తర దేశమున కరిష్టము। లజ్జచేష్ట-ప్రజలకు సుఖము। నిలబడియుండును - రాజులకు సుఖము.

పక్షఫలము:— శుక్లపక్షే యదా పౌషే మకరస్థో దివాకరః। ప్రజానాం వ్యాధి పీడా చ నృపాణాం సమరం భవేత్॥ తా॥ మకర సంక్రాన్తి శుక్ల పక్షమున వగుటచే ప్రజలకు రోగభయము, ప్రభువులకు యుద్ధములగును. తిథ్యాది ఫలములు : పౌష. శు ద్వాదశీ ఆ మకరే రవిః ౩౮-౧౩ త్రయోదశీ-భయము। ఆదివారము-దుర్భిక్షము మృగశిర - పశుపీడ। బ్రహ్మయోగము - వినాశము। కౌలవ - అతివృష్టి। కన్యాలగ్నము - ధరలు తగ్గును। 20 వ ముహూర్తము - కలహములు, రాత్రి - రాత్రించరులకు హాని। యత్స్వభో తి మధు శుక్లపక్షే వర్షనాథ సచివాదికం ఫలం। ప్రాప్నుయా ద్దురితము క్త విగ్రహ శ్చాయురర్థసుఖలం యశస్సుఖం॥

సస్య విచారము.

నాయక విచారము బట్టి పూర్వ సస్యములు బాగుగ ఫలించును. సస్యజాతక విచారముచే శారద సస్యములు బాగుగ ఫలించును. సర్వసస్య సముదాయమగు ౧౬ వీసములలో ౧౧ వీసములు పంటు ఫలించును.

ఆదాయ వ్యయములు

మేషవృశ్చికయోః ఆ ౧౧ వ్య ౫	సింహస్య	ఆ ౫ వ్య ౫
వృషభతులయోః ఆ ౫ వ్య ౧౪	ధనుర్మీనయోః	ఆ ౧౪ వ్య ౧౧
మిథునకన్యయోః ఆ ౮ వ్య ౧౧	మకరకుంభయోః	ఆ ౨ వ్య ౮
కర్కాటకస్య ఆ ౨ వ్య ౧౧	సర్వాదాయః ౮౩	సర్వ వ్య ౬౫

రాజపూజావమానములు

మేషస్య రా ౨ అ ౪	సింహస్య రా ౬ అ ౭	ధనుషః రా ౫ అ ౬
వృషభస్య రా ౫ అ ౪	కన్యాయాః రా ౩ అ ౩	మకరస్య రా ౧ అ ౨
[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]

కందాయ ఫలములు

అశ్వని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు ... [illegible]

ఫలం। [illegible]

నక్షత్ర ఫలము

అశ్విని	పుష్య	స్వాతి	ఉత్తరాషాఢ	రాజపూజ్యము
భరణి	ఆశ్లేష	విశాఖ	శ్రవణం	దురదృష్టము
కృత్తిక	మఘ	అనూరాధ	ధనిష్ఠ	అలంకారప్రాప్తి
రోహిణి	పుబ్బ	జ్యేష్ఠ	శ. భి	సౌఖ్యము
మృగశిర	ఉత్తర	మూల	పూ. భా	ఆయుర్వృద్ధి
ఆర్ద్ర	హస్త	పూ. షా	ఉ. భా	అర్థలాభము
పునర్వసు	చిత్ర	ఉ. షా	రేవతి	మహాభాగ్యము

ఉగాది మగువ

(యామిజాల పద్మనాభస్వామి)

౧

తొలిప్రొద్దు పనిడిపస్నెల వెలుంగుల పరాగంగుల లేటనీటిలో జలకమాడి,
చిన్ని మామిడిపిందె చీర సింగారించి,
రాణించు వేపపూ రైక తొడిగి,
గందు కుమ్మెద కొప్పునిందుగా నొవటికి తనివార మల్లెపూదండ లల్లి,
సంజ కెంజాయతో సంతరించిన మేలి సుమ చెందిరపు బొట్టు నొసట దిద్ది,
కలువ కన్గొలుకుల కాటుకను వెలార్చి,
జాణతనమున పడుచు ముస్తాబు తీర్చి,
పుడమి పూదీవ తొలిపూవు పూసినట్లు
కలికి తనమున వచ్చె ఉగాది మగువ.

౨

రేకులు విచ్చి, తావులకు రెక్కలవిచ్చి అనుంగు పాపలన్
ప్రాకుల, వాకలన్ తిరిగి రంజని మల్లియ పంచె వేసి, యా
యాకడ నంచు లేక వినవయ్యెడి ముద్దుల రాకపోక లా
ప్రాకుల కొమ్మపై ఎలుగరా యని కోయిల లేచె కూకలన్.

౩

కొలకొల కొల్లు కూయగ గసుర్లొ డిచెన్ పుడమిన్ జగాకుఱం
గుల నవులోచె మావున చిగుళ్లను,
పూవులు, పిందె లౌచు మా
వులు కయిసేయ అమెలత
పొందుగ విందులు తీర్చ ముద్దుకో
యిలలకు మాగనో ము లెట
లేగనో పాటకచేరి సేసెనో.

౪

పసుపు పచ్చని మామిళ్ల పంటలోన
వంటుగొన్నది క్రొత్త జవ్వనపు సొబగు;
పరాయలు బయలయ్యె పదిమంది
పరుచు నాని
ప్రకుపు తెరమీద చేపాడు పెరుగు
నోళ్లు.

౫

తీయతీయని ముత్తియాల్ పిరస్తై
పారె కోయిల ముద్దు పాటలోన,
వలరాజు పూవుటమ్ముల కమ్మదనమొల్కి
పలకబారిను చిల్క పలుకులోన,
పవన ప్రాకుల క్రొత్త పయసు కాపురములో
పాడనూపె తొలికొన్ను తెసగుతనము
వేపపూ తేమాభిమంత సేవమ్మలో
చలికారు ముల్లించె చింతపండు,
తెలుగు వెలుగులు వెలుగడ లలముకొనగ
ఇంపు నింపార క్రొత్త పుట్టింపుసొంపు
తేట సుమమల్లె చెక్కిలి గీటుచుండ
వలపు తెగ్రొంకె ఎలజవ్వనుల మొగాల.

౬

కలువలపూని... విద్దెలరాణి పొందగా
గలుగుట ... [illegible]

ఉగాది

[వందిత సత్యనారాయణరాజు]

పలుకవే త్రిలోక సర్వజ్ఞ్యనమ్మపై ... [illegible]

ప్రకటన

ఏప్రియల్ 12 వ తేదీ తెలుగు సంవత్సరాది యగుట చే మా కార్యాలయమునకు సెలవు. అందువల్ల 13 వ తేదీ శుక్రవారము పత్రిక వెలువడదు.

మేనేజరు.

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖ సం॥ చైత్ర శు॥ ప్రథమ 1956- సం॥ ఏప్రిల్ 12 గురువారం శు॥ ప్రథమ 6.39 ద్వితీయ రా 4-51 అశ్వ 10-52 వర్జ్యం 7-0 ల 8-33 వ. వర్జ్యం 20-2 ల 21-38 వ.

శు॥ తృతీయ ఏప్రిల్ 13 శుక్రవారం శు॥ తృతీయ రా 2-52 భర 9-49 వర్జ్యం 21-9 ల 22-40 వ.

ఆంధ్రపత్రిక

ఒరు శేయవి ఉమొసరించిన
వరవర యు(ప్రియము తన మనంబున వగు దా
వొరులకు వవి సేయకునికి
వరాయణము పరమధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖ సం॥ చైత్ర శు॥ ప్రథమ గురువారం

ఉగాది

కాలచక్ర పరిభ్రమణంలో మరొక సంవత్సరం గడచిపోయింది. అన్నివిధాలా అత్యంత శుభపరిణామాలకు దారితీసిన మన్మథ సమాప్తమై, నేటినుంచీ నూతన సంవత్సరం దుర్ముఖ ప్రారంభమవుతున్నది. తెలుగు ప్రజలకు ఇది సర్వ శుభప్రదమైన పవిత్ర దినం.

కాలవాహిని అనంతమైనది. యుగాలు, శకాలు, శతాబ్దాలు, దశాబ్దాలు ఈ మహాప్రవాహంలో అంతర్వాహినులు మాత్రమే; ఇవి లోకకల్యాణ సాధనకు, స్వీయాభ్యుదయ సంస్థాపనకు కంకణం కట్టుకున్న మానవుడు తన ప్రతిభా వ్యుత్పత్తులచేత నిర్ణయించుకున్న కాలమాన ప్రమాణాలు మాత్రమే. మానవ జీవితం ఒక మహాయాత్రలాంటిది. దానికి గమ్యస్థానం ఎంత ప్రధానమైనదో, కాలక్రమ నిర్ణయం కూడా అంతే ప్రధానమైనది. ఈ అనంతయాత్రలో ఒక వీడాది ఒక చిన్న మజిలీ; ఒక విరామస్థానం. [illegible]

మన్మథ నామ సంవత్సరంలో జరిగిన మహత్తర నిర్ణయాల ఫలితంగా తన భవిష్యత్తు ఆశావహం కాగలదన్న ఆత్మవిశ్వాసం ప్రతి భారతీయునికీ కలిగిందనే చెప్పవచ్చు.

కేవలం స్వార్థప్రయోజనాలతో తృప్తిపడడం భారతజాతి లక్షణం కాదు. తనతోపాటు, తన ఇరుగు పొరుగు కూడా శాంతి సౌఖ్యాలను అనుభవించాలనే ప్రతి భారతీయుడూ కాంక్షించేది. 'లోకా స్సమస్తా స్సుఖినో భవంతు' అన్నది అతని విశిష్ట లక్ష్యం. ప్రధాని నెహ్రూ నాయకత్వాన భారతప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగవిధాన ధ్యేయంకూడా ఇదే. 'పంచశీల' ప్రాతిపదికగా రూపొందుతున్న ఈవిధానం శాంతిప్రియులైన ప్రపంచప్రజ లందరి మన్ననలను పొందగల్గుతున్నది; ఖండ ఖండాంతరాలకు 'పంచశీల' ఖ్యాతి పరివ్యాప్తం కావడం శుభసూచకం; ప్రతి భారతీయుడూ గర్వించదగిన విషయం.

భాషారాష్ట్ర ఉద్యమంలో తొట్టిప్రజలకు దారి చూపిన ఖ్యాతి ఆంధ్రులది. పలుపైవళ్ళపాటు సాగించిన నిర్విరామ కృషి పర్యవసానంగా, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మబలిదాన ఫలితంగా ఆంధ్రులు తమ రాష్ట్రాన్ని సాధించుకోగలిగారు. ఇంతేకాదు. భాషారాష్ట్ర నిర్మాణం దేశఐక్యతకు భంగకరం కాజాలదనీ, దేశాన్ని సుసంఘటితంచేయడానికే దోహదమిస్తుందనీ ఏడాదిక్రితం జరిగిన ఎన్నికల ద్వారా నిరూపించగలిగారు.

చెల్లాచెదరైవున్న మూడుకోట్ల ఆంధ్రప్రజలు ఏక పరిపాలనా వ్యవస్థక్రిందికి వచ్చినప్పుడే ఆంధ్రరాష్ట్ర స్థాపన సార్థకమవుతుంది; అప్పుడే, అమరజీవి ఆత్మకు పరిపూర్ణశాంతి చేకూరుతుంది. ఈ ఆశయమే మరొక ఆరుమాసాలలో సిద్ధించబోతున్నది. వచ్చే అక్టోబరు నాటికి విశాలాంధ్ర అవతరించడం శాశ్వతంగా తెలుగుజాతి చరిత్రలో ఒక మహత్తర ఘట్టమనే చెప్పాలి.

ఆంధ్రులతోపాటు సమగ్ర భాషారాష్ట్రాలు కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ సోదరులకు కూడా ఏర్పడబోతున్నవి కాబట్టి, మన సౌభాగ్యను [illegible]

కార్మికుల వేతనాలు త్వరలో నిర్ణయం

పరిశ్రమలవారీగా సంఘాలు: యాజమాన్యం విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: దేశంలో ముఖ్యమైన పరిశ్రమలకు సంబంధించిన వేతన సంఘాలను నియమించడం విషయమై ప్లానింగు కమిషన్ ఆలోచిస్తున్నట్లు, వారు అన్ని ముఖ్య పరిశ్రమలకూ ఇలాంటి సంఘాల ఏర్పాటు చెయ్యాలని సూచించనున్నట్లు నేడు లోక్ సభలో కార్మికశాఖ పద్దులపై చర్చకు సమాధానం ఇస్తూ కార్మిక మంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ వెల్లడిచేశారు. అంతేగాక కమిషన్ సంకల్పాన్ని కార్మిక సమస్యా పరిశీలన బృందం ఆమోదించినట్లు కూడా తెలియజేశారు.

"రెండో పంచవర్ష ప్రణాళికలో కార్మికుల యథార్థ ఆదాయాలను ఎట్లా అధికం చెయ్యవలసి వున్నది ఈ సంఘములు ఆలోచిస్తాయి; నిర్ణయిస్తాయి. [illegible]

శాస్త్రీ, కార్మికుల వేతనాలను నిర్ణయించేందుకు వేతన సంఘాన్ని నియమించాలని కోరారు. [illegible]

బ్యాంకు సిబ్బంది సమస్యలు

[illegible]

దామాషా పెరుగుదల భేదం

[illegible]

గుర్రం - గడ్డి

[illegible]

"పోర్చుగీస్ పాకిస్తాన్"

బూటకపు పత్రం

కరాచీ, ఏప్రిల్ 11: "పోర్చుగీసు పాకిస్తాన్" అని వ్రాసి ఉన్న అచ్చు పత్రం ఒకటి జతచేసి భారత హైకమీషనరు పాకిస్తాన్ విదేశాంగమంత్రికి ఒక లేఖ పంపారు.

"పోర్చుగీస్ పాకిస్తాన్" అనే మాటను గోవా వరంగా అచ్చులో వాడటం చూపినట్లు శ్రీ నెహ్రూ ఈ సెలారంభంలో తెలియచేశారు.

అటువంటి దేదీ లేదనీ, అది నెహ్రూ అభూతకల్పన కావచ్చునీ పాక్ విదేశాంగ కార్యదర్శి వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్య సరికాదని నిరూపించడానికి అచ్చుపత్రం ఒకటి భారత హైకమీషనరు పాక్ విదేశమంత్రికి పంపారు.

పైగా ఈ కాగితం 1953 జూనులో అచ్చయినట్లు దానిపైనే ఉంది. ఇంకా ఈ పత్రాలను కరాచీ రేవు అధికారులు బొంబాయినుంచి వచ్చే ప్రయాణీకులకు ఇస్తూనే ఉన్నారు.

ఆజాద్ కాశ్మీర్ సేనల సత్తా

పాక్ అధ్యక్షుని భరోసా

[illegible]

పత్రికా రచయితల వేతన నిర్ణయ సంఘం

[illegible]

నిరుద్యోగ శాంతి

[illegible]

వ్యవసాయ రంగంలో చిక్కులు

[illegible]

కొత్త పరిశ్రమలు స్థాపించే ప్రయత్నం

భారత ప్రభుత్వ నూతన విధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: ఆర్థికబలాన్ని ఉన్న పరిశ్రమల్ని స్వాధీనపర్చుకోడానికి వ్యయం చెయ్యకుండా, ప్రాథమిక తరగతికి చెందినవానిలో కొత్త పరిశ్రమల్ని స్థాపించడం మేలు అనేది భారతప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానానికి ప్రధానాశయంగా కనపడుతుంది.

1948 లో ప్రకటించిన "పారిశ్రామిక" విధానాన్ని మార్చుకుంటున్నట్లు ఇదివరలో ఆర్థికమంత్రి శ్రీ దేశ్ ముఖ్ తెలియజేశారు. ఆలోచించిన మార్పుల ప్రకారం ప్రభుత్వ నూతనవిధానాన్ని పారిశ్రామికశాఖా మంత్రి శ్రీ కృష్ణమాచారి గురువారంనాడు లోక్ సభలో వివరించవచ్చని ఇక్కడ ఊహిస్తున్నారు. ఈ వివరణకు ముందు గురువారం ఉదయం యీ నూతన విధానాన్ని ప్రణాళికా సంఘం పరిశీలిస్తుంది. [illegible]

కొత్త కర్మాగారాలను కేవలం ప్రభుత్వమే స్థాపించి నిర్వహిస్తుంది. ఇంగువలో వ్యాపారులకి కొత్తగా ప్రవేశం ఉండదు. రెండో తరహా: వ్యాపారులూ పరిశ్రమలు నడుపవచ్చు, వృద్ధి చెయ్యవచ్చు. కాని ప్రభుత్వం కూడా ఈ పరిశ్రమల్లో ప్రవేశిస్తుంది. క్రమంగా ప్రభుత్వం నిర్వహించే వాటా ఎక్కువౌతుంది కూడా. ఇంక మూడో తరహా కేవలం వ్యాపారులకే వొదిలేస్తారు. [illegible]

హైదరాబాదులో ధరల హెచ్చు

ఎగుమతులను నివారించాలని నగర కాంగ్రెసు తీర్మానం

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, ఏప్రిల్ 7: [illegible]

రాష్ట్రాల బిల్లుపై శాసనసభల చర్చలు

ఆదివారం కాంగ్రెసు కార్యవర్గం పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: [illegible]

రెండు కాంగ్రెసు సంఘాలు కూడదు

[illegible]

ఆస్ట్రేలియా తీరంలో అణ్వస్త్ర పరీక్షలు

[illegible]

దుర్ముఖ శాంతి ప్రసాదించుగాక

(1 వ పేజీ 6 కాలం తరువాయి)

[illegible]క జీవితం కలుషితమైంది.

దుర్ముఖ ముఖ్యంగా రైతాంగానికి అనుకూలంగా వుంటుందని పంచాంగ కర్తలు చెప్పున్నారు. తెలుగువారు ఎంత ఆవేశపరులైనా, ఎంత ఉత్సాహవంతులైనా, వారి స్వభావం కృషీవలుల స్వభావం. నూటికి తొంభైమంది రైతులు వారిని ఆశ్రయించుకొని వున్నవారు, వారిపై ఆధారపడి వున్నవారు.

వర్షాలు బాగా పడతవని, పంటలు బాగా పండుతవని, ఈతిబాధలున్నా ప్రజలు ఆరోగ్యంగా, తిండికి తిప్పలు లేకుండా వుంటారట. ధాన్యాలకు ధర పలుకుతుందట! తెలుగు ప్రజలకు అంతకు మించి కావలసిందేమిటి? కడుపునిండి, కప్పవుంటే కరువు వుండదు! దుర్ముఖ ఆంధ్రు లందరికీ శుభప్రదం కాగలదు.

అయితే ప్రపంచశాంతి లేనప్పుడు ఆంధ్రులు మాత్రం ఎలా సుఖపడతారు? శాంతము లేకపోతే సౌఖ్యంలేదు. శాంతిని పొందడానికి ఆత్మనిగ్రహం అవసరం. ఆ ఆత్మనిగ్రహాన్ని అలవర్చుకొనడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ప్రతిఆంధ్రుడూ ఈ ఆత్మనిగ్రహాన్ని అలవర్చుకోవాలి. ప్రతి ఒక్కరూ నిగ్రహంతో వ్యవహారం చేస్తేనే విశాలాంధ్ర - ఆంధ్రప్రదేశ్ - రాష్ట్రాల జాబితాలోనే గాక రాష్ట్రాల్లోనూ అగ్రస్థానం వహించగలదు.

దుర్ముఖ సంవత్సరం ఆంధ్రులకు, భారతీయులకు, ప్రపంచ ప్రజ లందరికీ శాంతిని, శాంతి ద్వారా సౌభాగ్యన్ని ప్రసాదించుగాక!

సర్వేజనాః సుఖినో భవన్తు.

ఆంధ్ర రాష్ట్రంలో జపాను వరిసాగు

నారు పెంపకానికి రూ 10 వేలు మంజూరు

కర్నూలు, ఏప్రిల్ 10: రాష్ట్రంలో [illegible]

లైసెంకో పదవీచ్యుతి

డార్విన్ సిద్ధాంత వ్యతిరేకి

మాస్కో, ఏప్రిల్ 10: [illegible]

వ్యవసాయ నాయకుల బదిలీ

[illegible]

ఇజ్రేల్‌పై ఈజిప్టు దాడుల ఆపివేత

కైరోకు శ్రీ హామర్‌షెల్డ్ రాక

లండన్, ఏప్రిల్ 10 : పాలస్తీనాలో సమితి పరిశీలక దళాధిపతి మేజర్ జనరల్ బర్న్సస్ ఇజ్రేల్‌మీద ఈజిప్టు వీరుల (కమాండోల) దాడులను ఆపవలసిందిగా ఈజిప్టు ప్రధాని నాజర్‌కి తెలియజేసినట్లు ఇజ్రేల్ రేడియో నేటి రాత్రి ప్రకటించింది. ఆ చర్యలను నిలుపు చేయించి, ఆ సంగతిని తనకు తెలియజేయవలసిందిగా మేజర్ జనరల్ బర్న్సస్ కోరారనీ, ఆ కోరిక నెరవేరినదనీ ఇజ్రేల్ రేడియో వెల్లడించింది.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ పశ్చిమాసియా పరిస్థితులపై ఈజిప్టు నాయకులలో సంప్రదించే నిమిత్తం నేటి మధ్యాహ్నం విమానంలో కరాచీ చేరుకున్నారు. ఆయనతోపాటు మేజర్ జనరల్ బర్న్స కూడా కైరో వచ్చారు. జెరూసలెంలో శ్రీ హామర్‌షెల్డ్ ఇజ్రేల్ విదేశాంగ శాఖోద్యోగులతో సంప్రదింపులు జరిపారు.

ఈజిప్టు ఏకాంగి వీరులు నేటిరాత్రి గాజా ప్రాంతంలో తిరిగి ఆకస్మిక దాడి చేసి పారిపోయివారనీ, నీటి సప్లయి ఏర్పాట్లను నాశనం చేశారనీ ఇజ్రేలీ అధికారి ఒకరు నేడు జెరూసలెంలో ఆరోపించారు. ఇజ్రేల్-జోర్డాన్ సరిహద్దుల్లో దీర్ షీబా ప్రాంతంలో జోర్డాన్ ఏకాంగ దళాలకూ, ఇజ్రేల్ సైనికులు నిన్న రాత్రి, నేటి ఉదయం పోరాటాలు జరిగినవనీ ఇజ్రేల్ ఉద్యోగి ఆరోపించారు. వివిధ రంగాల్లోనూ ఇప్పటికి 11 మంది ఏకాంగ వీరులను చంపినట్లూ, 5 గురిని పట్టుకున్నట్లూ ఆ ఉద్యోగి ప్రకటించారు.

ఇజ్రేల్ పై ఏకాంగవీరుల దాడులను పొగుడుతూ కైరో రేడియో ప్రకటనలు చేయటం, ఇజ్రేల్ పై యుద్ధ ప్రకటన చేయటానికి సమానం అవుతుందని ఇజ్రేల్ విదేశాంగ శాఖోద్యోగి ఒకరు నేడు జెరూసలెంలో వ్యాఖ్యానించారు.

అరబ్ ఆరోపణలు

గాజాకు ఉత్తరంగా దయిర్ ఆల్ బాలా ప్రాంతంలో ఇజ్రేల్ గస్తీదళం ఒకటి నిన్న రాత్రి యుద్ధ విరమణహద్దులు దాటివచ్చి, ఈజిప్టు స్థావరాలలో అరగంటసేపు పోరాటం జరిపిందని ఈజిప్టు సైనికోద్యోగి ఒకరు నేడు ఆరోపించారు.

నిన్న రాత్రే ఇజ్రేల్ గస్తీ దళం ఒకటి సరిహద్దులుదాటి సిరియా భూభాగంలోకి జొరబడగా, సిరియా దళాలు తీవ్రంగా కాల్పులు జరిపినవనీ, ఇజ్రేల్ సైనికులు పారిపోతూ మందుగుండు సామగ్రిని విడిచిపెట్టి వెళ్లారనీ సిరియా సైనికోద్యోగి ఒకరు నేడు డామస్కస్‌లో ప్రకటించారు. ఈ వారంలో ఇది రెండవదాడి అట.

ఫ్రాన్సు హెచ్చరిక

ఇజ్రేల్-ఈజిప్టు సరిహద్దు పరిస్థితి చాలా విషమంగా ఉన్నట్లు ఫ్రాన్సు భావిస్తున్నదని ఆ ప్రభుత్వాలకు తెలుపవలసిందిగా అక్కడి రాయబారులకు ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ పినో ఆదేశించారు. ఉభయదేశాలూ యుద్ధచర్యలను కట్టిపెట్టవలసిందిగానూ, సమితి ప్రతినిధుల కృషికి తోడ్పడవలసిందిగానూ కోరబడినట్లు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

ఇజ్రేల్-ఈజిప్టు సరిహద్దు పరిస్థితి విషమించటంవల్ల లెబనాన్, సిరియా, ఇజ్రేల్ పర్యటనను శ్రీ పినో వాయిదా వేసుకున్నారు.

బ్రిటిష్ కార్మికనాయకుని సూచన

బ్రిటిషు కార్మికనాయకుడూ, మాజీ విదేశాంగమంత్రీ అయిన శ్రీ హెర్బర్ట్ మారిసన్ నేడు ఢిల్లీలో విలేఖరులతో గోష్ఠి జరుపుతూ అరబ్ ప్రతినిధులూ, ఇజ్రేల్ ప్రతినిధులూ సమావేశమై సంప్రదించాలని సూచించారు.

మలయా చూసివెడుతున్న బ్రిటిషు పార్లమెంటు ప్రతినిధివర్గానికి ఈయన నాయకుడు.

శాంతి అవసరాలకు అణుశక్తి

కాల నిర్ణయంలేకుండా సమావేశం వాయిదా

వాషింగ్టన్ ఏప్రిల్ 10 : శాంతియుతావసరాలకు అణుశక్తిని వినియోగించే అంతర్జాతీయ సంస్థకు నెలకొల్పేందుకు ఇక్కడ నేడు సమావేశం కావలసిన 12 దేశాల సమావేశం గడువు నిర్ణయించకుండా వాయిదా పడ్డది. వాయిదాకు కారణంకూడా తెలపటం జరగలేదు.

ఈ సమావేశం నిన్న జరగవలసింది ఈరోజుకు వాయిదా పడ్డది. మార్చి 22 తేదీ కడపటి సమావేశం జరిగింది.

గోవా — పాక్ విమానాల నిలుపుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: భారత సరిహద్దులకు పదిమైళ్ళలో (సముద్రతీర సరిహద్దులలో సహా) విదేశ విమానాలు పోరాదని ఇటీవల భారత ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞమూలంగా "పోర్చుగీసు భారత విమానయాన సంస్థ" కరాచీ—గోవాల మధ్య విమానాలను నిలిపివేసి, ఆ ఆజ్ఞ ఏవిధంగా వర్తింపచేస్తారో భారత అధికారులను వివరీకరించవలసిందని అడిగారు.

శ్రీలంక ప్రధాని రాజీనామా

కొలంబో, ఏప్రిల్ 11: శ్రీలంక ప్రధాన మంత్రి సర్‌జాన్ కొటెలవాలా ఇవాళ మధ్యాహ్నం గవర్నర్ జనరల్ సర్ ఆలివర్ గుణతిలకను దర్శించారు. సర్ జాన్ తమ మంత్రివర్గం రాజీనామాను అందచేశారని తెలుస్తోంది.

శ్రీ నెహ్రూ ఫ్రాన్సు, యుగోస్లావియాల సందర్శనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: జూలై మాసంలో యూరప్ వెళ్లినప్పుడు ప్రధాని శ్రీ నెహ్రూ యుగోస్లావియా, ఫ్రాన్సు దేశాలు కూడా సందర్శిస్తారని తెలుస్తోంది.

ఆకాశమంటుతున్న ఆహారపదార్థాల ధరలు

రాజమండ్రిలో సామాన్యుల స్థితి

రాజమండ్రి, ఏప్రిల్ 9 : ప్రజలకు నిత్యజీవితంలో అత్యవసరమైన ఆహార పదార్థాల ధరవరులు రోజురోజుకూ మితిమించి పెరిగి మిన్నంటుతున్నాయి. ధరలిట్లా పెరగటంవల్ల సామాన్య ప్రజలు అప్పులపాలవుతున్నారు. నిత్యజీవనం దుర్భరమవుతోంది. ఈ ధరలిట్లా కొన్నినెలలు నిలిస్తే సామాన్య ప్రజలు తమకొంపలను దుకాణదారుల దాకీలకు కట్టివేయవలసివచ్చే ప్రమాదమున్నది!

రాజమండ్రి బజారులో గత సంవత్సరం యీ రోజులలో ధరలు—యిప్పటు మార్కెటు ధరలు పరిపోల్చి యీ క్రింద తెలుపుతున్నాము.

సరుకు వివరం	బస్తా	గత సంవత్సరం	ప్రస్తుత ధర
బియ్యం (అక్కుళ్లు)	166 సౌన్లు	36-0-0	54-0-0
కందులు	,,	14-8-0	27-0-0
మినుములు	,,	28-0-0	38-8-0
పెసలు	,,	28-0-0	34-8-0
నువ్వులు	,,	40-0-0	75-0-0
నువ్వులనూనె (గవ్వనూనె)	వీశె 1 కి	2-10-0	3-8-0
మిర్చి	మణుగు 1 కి	10-0-0	22-0-0

యుద్ధానికి దిగబోమని పాక్ మంత్రి ప్రకటన

భద్రతా మండలిలో రష్యా వీటో ప్రయోగించదని ఆశ

ఢాకా, ఏప్రిల్ 10 : భారతదేశంతో పాకిస్తాన్ యుద్ధానికి దిగే ప్రసక్తి అవకాశమే లేదని చెప్పారు, ఉభయదేశాల ప్రధాన మంత్రుల సమావేశం జరిగే సూచనలు కనపడ్డం లేదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ హమీదుల్ హక్ చౌదరి అన్నారు.

భద్రతామండలిలో కాశ్మీరు సమస్య వస్తే రష్యా వీటో ప్రయోగించదని ఆశిస్తున్నట్లు శ్రీ చౌదరి చెప్పారు.

కరాచీలో జమయత్ ఉలేమా ఆధ్వర్యంలో ఇవాళ జరిగిన బహిరంగ సభలో, భారతదేశంతో రాయబార సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని ఒక తీర్మానం చేశారు. ఈ సభలో ముస్లింలీగ్ అధ్యక్షుడు సర్దార్ అబ్దుల్ నిష్తార్ ఉపన్యసిస్తూ, కాశ్మీరు సమస్య పరిష్కారంకోసం పాకిస్తాన్ ఏ అవాంతరాలకైనాసరే సిద్ధపడాలని హెచ్చరించారు.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ హమీదుల్ హక్ చౌదరి పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, భద్రతా మండలిలో కాశ్మీరు సమస్య వచ్చినప్పుడు రష్యా వీటో ప్రయోగించదని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

కాశ్మీర్, అఫ్గనిస్తాన్, సమస్యలపట్ల రష్యా వెలిబుచ్చిన అభిప్రాయాలు, కేవలం ఒక పక్షం వాదాన్ని మాత్రమే విన్నందువల్ల ఏర్పడినవన్నారు. రెండో పక్షం వాదంకూడా విన్న తరవాత రష్యా తప్పకుండా తన అభిప్రాయాలు మార్చుకుంటుందని నమ్ముతున్నట్లు శ్రీ చౌదరి చెప్పారు.

కాశ్మీరు సమస్యపై చర్చలకోసం భారత పాకిస్తాన్ ప్రధాన మంత్రులు సమావేశమయ్యే అవకాశాలు కనపడ్డం లేదని శ్రీ చౌదరి అన్నారు.

"కాశ్మీరులో జనవాక్య సేకరణ సమస్యను చర్చించడం ఇష్టపడ్డంలేదనే అభిప్రాయాన్ని శ్రీ నెహ్రూ తొలగించేవరకూ ప్రధానుల సమావేశానికి ఎటువంటి అవకాశం లేదు" అని శ్రీ చౌదరి చెప్పారు.

ఉభయ దేశాలమధ్య వైషమ్యాలకు కారణాలైన సమస్యలకోసం పాకిస్తాన్ భారతదేశంతో యుద్ధానికి దిగుతుందనే ప్రసక్తికే తావులేదని శ్రీ చౌదరి అన్నారు. "అసలు అటువంటి యుద్ధం గురించిన ఆలోచనకే ఆస్కారం లేదు" అన్నారు.

సరిహద్దు సంఘర్షణలనేవి ఆ ప్రాంతాలలో వైరాలూ, ఉద్రేకాలూ రెచ్చగొట్టిన మాట నిజమే నన్నారు. అయితే సరిహద్దుల పరిస్థితి సర్వే, నిర్దేశ కార్యక్రమాలవల్ల త్వరలోనే బాగుపడుతుందన్నారు.

తగవులు వచ్చినప్పుడు స్వయంగా వానిని పరిష్కరించుకోలేని పక్షంలో పరిష్కర్తృత్వానికి ఒప్పుకోవాలని శ్రీ చౌదరి అన్నారు.

శ్రీలంకలో ఎన్నికలపై ఎటువంటి వ్యాఖ్యానం చెయ్యడానికి శ్రీ చౌదరి నిరాకరించారు.

అఫ్గనిస్తాన్‌లో మైత్రి సంపాదించుకోడమే పాకిస్తాన్ వాంఛ అని చెప్పారు. పాకిస్తాన్ భూభాగం మీదుగా జరిగే అఫ్గన్ వర్తకపు రవాణాలో ఇబ్బందుల్ని తప్పకుండా తొలగించడానికి కృషి చెయ్యగలరని చెప్పారు.

శరణార్థుల రద్దీ కొంత తగ్గింది

తూర్పు పాకిస్తాన్ నుంచి పశ్చిమ బెంగాల్‌కు పారిపోతున్న శరణార్థుల రద్దీ కొంత తగ్గిందని శ్రీ చౌదరి చెప్పారు. పరారీ నిలపడానికి తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వము, శాశ్వతోద్యోగులూ కృషి చెయ్యగలరని చెప్పారు.

హిందువుల పరారీ నిలుపుదలకై తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలతోపాటు భారత ప్రభుత్వం కూడా కొన్ని చర్యలు తీసుకోవలసి ఉంటుందన్నారు. ఈ చర్యలపైన ముమ్ముందు జరగబోయే పాక్-భారత సమావేశంలో చర్చిస్తారు.

శరణార్థుల ఆస్తిక్రయాలు

శరణార్థులు వ్యవసాయ భూమి మినహా ఇతర స్థిరాస్తులను అమ్ముకోడానికి 1949 జూలై 26కు ముందు చేసుకున్న ఏర్పాట్లను పూర్తిచెయ్యడానికి వీలుగా స్థిరాస్తి విక్రయాను మతి ఆర్డినెన్సును మరో సంవత్సరం అమలులో ఉంచగలరని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఆర్డినెన్సు ఆస్తి విక్రయానికికే కాక వినిమయ పద్ధతి ఆర్డి, తనఖాలకు కూడా వర్తిస్తుంది. సేద్యభూమి అన్యాక్రాంతం పైని నిషేధం మాత్రం యథాతథంగా ఉంటుంది.

భారతదేశంతో రాయబారాలు తెంచుకోవాలి

కరాచీ బహిరంగసభ తీర్మానం

కరాచీ, ఏప్రిల్ 10: కాశ్మీరు సమస్యని తిరిగి భద్రతామండలి పరిశీలనకు ... పాకిస్తాన్ ప్రభుత్వం

నిర్ణయించి నప్పటికీ, భద్రతామండలి ఈ సమస్యని పరిష్కరిస్తుందనే నమ్మకం తిలమాత్రం లేదని ముస్లింలీగ్ అధ్యక్షుడు సర్దార్ అబ్దుల్ రాబ్ నిష్తార్ ఇక్కడ బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

కాశ్మీరుసమస్య పరిష్కారం కానివ్వనందుకు నిరసన సూచకంగా భారతదేశంతో రాయబార బాంధవ్యాలను పాకిస్తాన్ తెగతెంపులు చేసుకోవాలని జమయత్ ఉలేమా అధ్వర్యంకింద జరిగిన ఈ బహిరంగసభ తీర్మానంచేసింది.

భద్రతామండలి పరిష్కరిస్తుందనే ఆశ లేకపోయినా పాక్ ప్రభుత్వం నిర్ణయంచేసింది కాబట్టి, భద్రతామండలికి జనవాక్య సేకరణ తీర్మానాన్ని అమలు జరిపించడానికి అయిదారు మాసాలు వ్యవధి నిర్ణయించాలని శ్రీ నిష్తార్ అన్నారు.

ఇప్పుడు కాశ్మీర్‌ను అపహరించనిచ్చినట్లయితే రేపు భారతదేశం తూర్పు పాకిస్తాన్‌నీ, తరవాత పశ్చిమ పాకిస్తాన్‌నీ కబళిస్తుంది అని శ్రీ నిష్తార్ హెచ్చరించారు. అందువల్ల పాకిస్తాన్ ప్రజలు ఎంతటి అవాంతరానికైనా సరే సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

బహిరంగసభకు మూడు వేల మంది వచ్చారు.

పాకిస్తాన్ దేశమంతటా అందరికీ సైనికశిక్షణ ఇప్పించాలనీ, కాశ్మీరు సమస్య విషయంలో భద్రతామండలికి ఆరుమాసాలు వ్యవధి నిచ్చి, వ్యవధి అనంతరం ఎటువంటి చర్య తీసుకోడానికైనా పాకిస్తాన్‌కి స్వేచ్ఛ ఇవ్వాలనీ సూచిస్తూ బహిరంగసభ తీర్మానాలు చేసింది.

శ్రీ బండార్‌నాయకే విజయం

సోషలిస్టులకు పూర్తి సంఖ్యాబలం

కొలంబో, ఏప్రిల్ 11: శ్రీలంక(సింహళం)పార్లమెంటు ఎన్నికల్లో ప్రభుత్వపక్ష పరాజయం, సోషలిస్టుల విజయం నేటి ఫలితాలతో పూర్తిగా తేలిపోయింది. ఇంక సోషలిస్టు నాయకుడు శ్రీ బండార్ నాయకే ప్రధాన మంత్రిగా సోషలిస్టు ప్రభుత్వస్థాపన తథ్యం.

ఇవాళ తెలిసిన ఫలితాల్లో ఇంతవరకూ ఎన్నికల్లో ఎవరికీ రానంత వోట్ల సంఖ్యాధిక్యతతో మహాజన ఏక్సత్ పెరమూనా (సోషలిస్టు) నాయకుడు శ్రీ బండార్ నాయకే విజయం ఒకటి. ట్రాట్స్కీ వర్గానికి చెందిన నవలంక సామసమాజ పక్షనాయకుడు డా॥ యన్. యం. పెరీరా విజయం మరొకటి. ఇంతవరకూ తెలిసిన ఫలితాలలో ఇద్దరు మరో మంత్రులు పరాజయం పొందారు.

తమిళభాషనుకూడా సింహళభాషతో సమానంగా రాజభాషగా గుర్తించాలని కోరుతూ ఎన్నికలలో పాల్గొన్న ఇద్దరు తమిళ అభ్యర్థులలో ఒకరు గెలిచారు. రెండో అభ్యర్థి ఫలితం ఇంకా తెలియలేదు.

ఆరు నియమిత స్థానాలతో సహా మొత్తం 101 స్థానాల్లో ఎన్నిక జరిగిన 95 స్థానాలలో ఇప్పటికి 90 ఎన్నికల ఫలితాలు తెలిశాయి.

వీనిలో శ్రీ బండార్ నాయకే పక్షానికి 50, నవలంక సామసమాజపక్షానికి 14, ఐక్యజాతీయ పక్షానికి (ప్రస్తుత ప్రభుత్వపక్షం) 8, సమాఖ్య పక్షానికి 9, కమ్యూనిస్టులకు 3, స్వతంత్రులకు 4, తమిళ పక్షానికి 1, తమిళ కాంగ్రెస్‌కు 1, స్థానాలు లభించాయి.

అంటే శ్రీ బండార్ నాయకే పక్షానికి ప్రభుత్వం నిర్మించడానికి తగిన సంఖ్యాధిక్యత లభించింది.

పూర్వ మంత్రివర్గంనుంచి ఇదివరలో రాజీనామా ఇచ్చిన శ్రీ ఆర్. జి. సేనానాయకె స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెల్చారు.

బండారునాయకే ప్రమాణస్వీకారం

సింహళ ప్రధాన మంత్రిగా రేపు ప్రమాణం స్వీకరిస్తానని మహాజన ఏక్సత్ నాయకుడు బండారునాయకే వెల్లడించారు.

శ్రీమతి మావ్లంకర్ ఎన్నిక

అహమ్మదాబాద్, ఏప్రిల్ 10 : లోక్‌సభ సభాపతి కీ॥ శే॥ మావ్లంకర్ సతి శ్రీమతి సుశీలాబాయి మావ్లంకర్, లోక్‌సభకు అహమ్మదాబాదు నియోజకవర్గంనుంచి పోటీలేకుండా ఎన్నికైనట్లు నేడు అధికారరీత్యా ప్రకటించారు.

నాగార్జునసాగర ఎడమకాలవ 'ఆంధ్ర' భాగానికిబుడమేరురిజర్వాయిర్‌గతి?

కట్టలేరుదాకా హైదరాబాదు పరిశీలన సమాప్తం: తమ్మిలేరువరకూ జరగాల్సిన పని అయోమయం

నందిగామ తిరువూరు నూజివీడు చింతలపూడి తాలూకాలకు కాలవమార్గం పరిశీలించడానికి అడవులు గుట్టలు అడ్డము

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కర్నూలు, ఏప్రిల్ 11 : నాగార్జున సాగరం ఎడమ కాలవ మార్గాన్ని హైదరాబాదు ఇంజనీర్లు కట్టలేరుదాకా పరిశీలించారు. అక్కడనుంచి తమ్మిలేరు వరకూ ఆంధ్ర ప్రభుత్వం పరిశీలనలు జరిగించవలసివున్నదిగాని, ఇంతవరకూ పరిశోధన ప్రారంభించాలనే ప్రయత్నమే జరగలేదని తెలుస్తున్నది. ఆంధ్రభాగంలో నందిగామ, తిరువూరు, నూజివీడు, చింతలపూడి తాలూకాలకు ఎడమకాలవనీరు లభిస్తుంది. అయితే ఈ ప్రాంతం అంతా గుట్టలతో చిట్టడవులతో అయోమయంగా వున్నదని అధికారిక భావంగా విదితమవుతున్నది.

పాదుపు సాధించాలనే ఉద్దేశంతో తొమ్మిది పరిశోధక బృందాలను రద్దు చేయాలని ఆంధ్ర పబ్లిక్‌వర్క్సు శాఖ నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రద్దు అయ్యే బృందాలలో ఈ కాలవ పరిశోధక బృందం ఒకటి అనికూడా చెప్తున్నారు.

దీనిమూలంగా ఎడమకాలవ మార్గ పరిశీలన అసంపూర్తంగా ఉండిపోయే ప్రమాదం ఉన్నది. అసంపూర్తమైన పరిశీలనా ఫలితాలకు ధనాన్ని కేటాయింపు చేసుకోవడం సుగమంకాదు.

నిర్వహణ సంఘాన్ని నిర్లక్ష్యంచేయడం

పైగా పరిశీలన జరగకుండా చేయడం నాగార్జున సాగరం నిర్వహణ సంఘ నిర్ణయాలను త్రోసిపుచ్చడమే అవుతుంది.

లోగడ కుడికాలవ పరిశీలనకు కేటాయించిన జీపులను ఆంధ్రప్రభుత్వం తగ్గించివేసింది. ఎప్పుడు ఎడమకాలవ పరిశీలనకే—తమకు సంబంధించినంతవరకూ, తగ్గించివేసింది.

నాగార్జున సాగరం నిర్వహణ సంఘం సంపూర్ణ అధికారాలు కలిగిన సంస్థ, రెండు రాష్ట్రాల మంత్రివర్గాల ప్రతినిధులూ కలిసి చేసిన నిర్ణయాలను, ఆంధ్ర పబ్లిక్‌వర్క్సు శాఖ ఇట్లా తృణీకరించడం, పనికి తీవ్రమైన ఆటంకం అని చెప్తున్నారు.

బుడమేటి మళ్లింపు కాల్వ శంకుస్థాపన

సమగ్ర పథకం కావాలని ప్రజల నినాదాలు

బెజవాడ, ఏప్రిల్ 11 : ఇక్కడికి 14 మైళ్ళ దూరాన ఉన్న కొలూరు వద్ద బుడమేరు మళ్ళింపు కాలవ త్రవ్వకానికి నేటి ఉదయం శంకుస్థాపనోత్సవం జరిగింది.

శంకుస్థాపన చేయడానికి నియమితులైన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, పబ్లిక్‌వర్క్సు మంత్రి కలసి బెజవాడనుంచి కొలూరుకు పోయినంతసేపూ, వారికి "బుడమేటి సమగ్ర పథకాన్ని అమలు చేయాలి" అనే నినాదాలు ఉన్న అట్టలు ఎదురైనాయి.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరాజు తమకు ఇలా శంకుస్థాపనచేసే గౌరవం దక్కినందుకు కృతజ్ఞత ప్రకటిస్తూ, శ్రీ ప్రకాశం మంత్రివర్గంచేసిన పనులను వివరించారు.

కర్నూలు, ఏప్రిలు 11: ఏసువ ... ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జి. వి. నారపరెడ్డికి మూడు నెలలు శలవు మంజూరయింది.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 11:

బంగారు వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ వేల్యుటాక్సుతో సహా రు. 67-0-0


పెట్లాం బంగారం తులం	రు. 106-14-0
నూనె బంగారు	రు. 105-4-0
సీమవెండి తులం100కి రిడి	రు. 181-8-0
చిల్లర ధర	రు. 1-14-0

న్యూయార్కు దూది

జూలై వాయిదా ధరలు

న్యూయార్కు, ఏప్రిల్ 10: న్యూయార్కు, కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభ ధర	33.60
నేటి ముగింపు ధర	33.67



ఉగాది చిన్నకథ

నీవు నేర్పిన విద్యయే...

"శివరామ"

పండుగ మరి రెండురోజులే వుంది!

ఆ సాయంకాలం అయిదుగంటల వేళ ... వంటగదిముందు కూర్చుని, ఆ రాత్రికి వండదలచిన కూరను, అనూరాధమ్మగారు తరుగుతూ - పదినిమిది మాసాలక్రితం కొత్తగా కాపరానికెళ్లి, పండుగసెలవుల్లో ఇంటికి తిరిగివచ్చిన కుమార్తె రాధతో ఏమిటో మాట్లాడుతూంది.

మాటలమధ్యలో రాధ, తల్లితో: "ఏమి అమ్మా ... అన్నయ్య ఇంకా రేడియో తీసుకురాలేదం? ఈ మారు నే ఇక్కడికి వచ్చేసరికి - ఇల్లు ఎగిరిపోయేటట్లుగా అది మ్రోగుతూ వుంటుంది అనుకొన్నా" - అంటూంటే -

అనూరాధమ్మగారు చిన్నగా నవ్వి, "అవును ... నువ్వన్నట్లుగా అన్నీ సవ్యంగా జరిగివుంటే రేడియో ఇంట్లో మ్రోగుతూండవలసిందే! ... కానీ గత పండుగల సందర్భంలో నిన్ను మేం తీసుకురాని విధంగానే యేవో యిబ్బందులు రావటంవల్ల వాళ్ళు - పండుగకు అల్లుడ్నీ కూతుర్నీ పిలుచుకు పోలేదు. తీసుకు వెళ్లటమంటే మాటలా? ఎన్ని దూసుకోవాలి... నిన్ను మేం తీసుకురా గలిగామా? "ఎన్నో యిబ్బందులు పడుతున్నాం... ఇప్పుడు అల్లుడ్ని పిలవటం యేమిట"ని- మీ నాన్నగారంటూంటే - బ్రతిమాలి, బామాలి-నిన్ను రప్పించి, అతడికి ఆహ్వానం పంపించటం జరిగింది. ఏమైనా ఇది ...

వాడూ నీకూ తేడావుందోయ్... ఎవరి పరిస్థితుల బట్టి వాళ్ళు నడుచుకు పోతూండాలి.

మనం అనేక యిబ్బందులు పడుతున్నాం. ఆ సంగతులు మీ బావ ప్రభాకరరావుకు తెలుసు. ఇక నీ సంగతి-నీ మామ జానకిరామయ్యగారు యింటి ఆస్తి కలవాడు. ...

తూంది. ఈ మాటా పుడితో వాటి సంగతే మరిచాం" - అంది రాధ.

ఇంతలో దూరంలో సుబ్బారావును బయటనుంచి కేక వేశారు. "ఒకసారి సుబ్బారావ్ శ్రీ వస్తున్నా" - అంటూ అతను బయటకు నిష్క్రమించాడు!

* * *

కావలెను: మా సరుకులు విరివిగా ప్రచారముచేయుటకు ఆంధ్రలో అర్గనైజర్లు కావలయును. రూ 100/- జీతం రోజు 1కి రు 3. టి. ఏ. యివ్వబడును. దరఖాస్తుతో మీ అడ్రసుగల పోస్టులు కవరు 25తారీఖులోపల పంపండి.

I. C. T. D. Company,
(Regd) Villivakam, Madras.

పాక్ ముస్లిముల దురాక్రమణ

అస్సాంలో కొన్ని ప్రాంతాలు తమవని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: సిల్హెట్ నుంచి భారత దేశంలోకి వచ్చిన పాకిస్తానీ ముస్లిముల వివరాలను దర్యాప్తుచేసి నివేదిక పంపించమని అస్సాం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని శ్రీ ఎస్. సి. దేబ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా లోక్ సభలో విదేశీ వ్యవహారాల శాఖ ఉప మంత్రి శ్రీ అనిల్ కె. చాందా నేడు చెప్పారు.

కాచార్ జిల్లాలో కొంత భాగం తమకు రావాలని ఇట్లా వచ్చిన ముస్లిములు ప్రచారం చేస్తున్న సంగతి తమకు తెలియదని, ఈ వ్యవహారం పరిశీలిస్తామని కూడా శ్రీ చాందా చెప్పారు.

శ్రీ దేబ్: సరిహద్దులలో కొన్ని చోట్ల పాకిస్తానీ సైన్యాలను సమీకరించడం జరిగిందా?

శ్రీ చందా: సరిహద్దులలో మనం మన సైన్యాలను సమీకరించినట్లు పత్రికలలో ని ఆరోపణలను చేసు చూశాను. మనకు సంబంధించినంత వరకు అటువంటి దేమీ జరగలేదని చెప్పగలను. అట్లాగే పాకిస్తాన్ సైన్యాలను వారిదెప్పు సరిహద్దులలో సమీకరించారనే ఆరోపణలు కూడా నిరాధారాలని అనుకుంటాను.

శ్రీ హెచ్. ఎ. కామత్: నిరాధారాలని అనుకుంటానని మంత్రి చెబుతున్నారు. అంటే భారత ప్రభుత్వ రహస్య పోలీసు శాఖ ఈ విషయమై సమాచారమేమీ మంత్రికి అందచేయలేదని అనుకోవాలా?

శ్రీ చాందా: రహస్య పోలీసు శాఖ మాకు అందచేసిన సమాచారాన్ని వెల్లడించడం వాంఛనీయం కాకపోవచ్చు.

శ్రీ దేబ్: కొన్ని ప్రాంతాల భారతదేశానికి ఇస్తవనే ధ్యేయం కారణంగా సరిహద్దుల నిర్దేశక కార్యక్రమం కొన్ని సందర్భాలలో ఆగిపోయిన మాట నిజమా?

శ్రీ చాందా: సరిహద్దుల నిర్దేశక, పరిశీలన పని కొన్ని ప్రాంతాలలో కొంతకాలంగా జరుగుతున్నది. ఒక్కొక్కప్పుడు కొంచెం మందగిస్తుంది. ఏదో కొన్ని ప్రాంతాలు మనకు వస్తవనే కారణాన పని ఆపివేశారని నేను అనుకోవడంలేదు.

శ్రీమతి కొంగ్‌మన్: అస్సాం సరిహద్దులలో అనేకచోటను పాకిస్తాన్ ఆక్రమించుకొంటున్నదని ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ చాందా: సరిహద్దుల నిర్ణయం సరిగ్గా జరగని ప్రాంతాలనేకం ఉన్నవి. వివాద ప్రాంతాలు కొన్ని ఉన్నవి. ఈ విషయమై నిశ్చయమైన సమాచారం నా దగ్గర లేదు. ఏ మైనా భారత ప్రాంతంలోకి ఆక్రమణలను జరగనివ్వం;

శ్రీ సి. డి. పాండే: విదేశీయులు - అదీ ఈ పాకిస్తానీ ముస్లిములు ఏదో అల్లరి చేసేందుకని మనదేశానికి రావండా ప్రభుత్వం చూస్తారా?

శ్రీ చాందా: చేయవలసిన ఏర్పాట్లన్నీ చేస్తున్నాం. ఒకే ఒక కుటుంబానికి అటొక ఇలు, ఇటొక ఇల్లు సరిహద్దు అది అని సభ్యులకు తెలుసు గదా?

శ్రీ రామదాసు అడిగిన ప్రశ్నకు ఉపమంత్రి వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానం ఇట్లా ఉన్నది: పశ్చిమటి వైపున (జమ్ము-కాశ్మీరు ప్రాంతం పోను) భారత పాకిస్తాన్ సరిహద్దు పొడవు 1608 మైళ్లు. అక్కడ ఇంకా 779 మైళ్ళ పొడవున సరిహద్దు నిర్ణయించే స్తంభాలను నాటవలసి ఉన్నది. తూర్పువైపున సరిహద్దు పొడవు 2468 మైళ్ళు. ఇంకా 1396 మైళ్ళ పొడవున స్తంభాలు నాటించవలసి ఉన్నది."

పశ్చిమాసియా రంగంలో అమెరికా ప్రవేశం

దురాక్రమణను ప్రతిఘటించ

డానికని అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 9: పశ్చిమాసియాలో ఎవరు దురాక్రమణ జరిపినా అమెరికా దానిని ప్రతిఘటిస్తుందని శ్రీ ఐసెన్‌హోవర్ ఈరోజు ప్రకటన చేశారు.

తానూ, విదేశాంగమంత్రి శ్రీ డలెస్ కూడా పశ్చిమాసియా పరిస్థితిని చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నామని ఆయన ఆ ప్రకటనలో వెల్లడించారు.

అరబ్-ఇస్రేలీ పోరాటాన్ని నివారించేందుకు అవసరమయితే సైనిక చర్య తీసుకునే అధికారాన్ని కూడా కాంగ్రెసును శ్రీ ఐసెన్‌హోవర్ కోరవచ్చునని ఒక వదంతి బయలుదేరింది. కాంగ్రెసులో ఉభయపక్షాల నాయకులను రేపు సమావేశం కావాలని శ్రీ డలెస్ కోరటం ఈ వదంతులకు ఆధారం అయింది.

జార్జియా రాష్ట్రంలో ఉన్న తన విశ్రాంతి భవనం నుంచి శ్రీ ఐసెన్‌హోవర్ ఈ ప్రకటన చేశారు. శ్రీ ఐసెన్‌హోవర్, శ్రీ డలెస్ పశ్చిమాసియా పరిస్థితిని గురించి పూర్తిగా చర్చించి కొన్ని నిర్ణయాలకు వచ్చినట్లు ఆ ప్రకటన తెలియజేస్తున్నది. ఈ చర్చల ఫలితంగా వారు రెండు నిర్ణయాలకు వచ్చారని ఆ ప్రకటన తెలుపుతున్నది. అవి ఈ విధంగా ఉన్నవి:

(1) పశ్చిమాసియాలో శాంతి రక్షణకు ఐక్యరాజ్య సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌ని అమెరికా పూర్తిగా సమర్థిస్తుంది.

(2) సమితి నియమావళికి అనుగుణంగా చట్టబద్ధంగా, పశ్చిమాసియాలో దురాక్రమణను నిరోధించటానికి అమెరికా తన బాధ్యతలు నిర్వహిస్తుంది.

బ్రిటన్ హర్షం

లండన్‌లో బ్రిటిష్ అధికార వర్గాలు శ్రీ ఐసెన్‌హోవర్ ప్రకటనకు హర్షం వెల్లడించారు. కొన్ని వారాలనుంచీ బ్రిటన్ పశ్చిమాసియా పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది కనుక బ్రిటన్, అమెరికాల విధానాలు మార్పుకోవాలని వాదిస్తున్నదనీ, శ్రీ ఐసెన్‌హోవర్ ఈ అంశాన్ని గుర్తించారనీ ఈ వర్గాలు తృప్తిపడ్డారు. కిందటివారం అవాంతరమేమీ లేదంటూ శ్రీ డలెస్ చేసిన ప్రకటనకు ఇది భిన్నంగా కూడా వున్నది.

హామర్‌షెల్డ్ ఆగమనం

బైరూత్, ఏప్రిల్ 10: పశ్చిమాసియా పరిస్థితిని పరిశీలించేందుకు భద్రతామండలి ఆదేశం ప్రకారం ఐక్యరాజ్య సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ నేడు లెబనాన్ రాజధాని అయిన బైరూత్ నగరానికి వచ్చారు.

ఈజిప్టు హెచ్చరిక

ఈజిప్టు సైన్యం ఇస్రేల్ దురాక్రమణను ఎదుర్కొనేందుకు సిద్ధంగా సరిహద్దులమీద కాచుకుని ఉన్నదని కైరో రేడియో నిన్నరాత్రి ప్రకటించింది. దురాక్రమణ ప్రమాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు ఈజిప్టు సైన్యం ఈ తడవ వెనకాడదని కైరో రేడియో హెచ్చరించింది.

"ఇస్రేలుకు శాంతి అక్కర్లేకపోతే వాళ్ళ దేశంలోకే యుద్ధాగ్నిని తీసుకుని పోగలం" అని కైరో రేడియో ఉద్ఘాటించింది.

ఇస్రేల్ × సైదళాలతో నిన్న ఉదయం జరిగిన సంఘర్షణలలో 7 గురు ఈజిప్టు కమాండో సైనికులు చనిపోయినట్లు ఇస్రేల్ సైనికోద్యోగి ఒకరు నిన్న జెరూసలేంలో వెల్లడించారు. ఒక ఇస్రేల్ సైనికుడు మరణించాడు.

అమెరికా ప్రయత్నాలు

గాజా ప్రాంతంలో యుద్ధవిరమణ ఏర్పాటుచేయవలసిందిగా ఈజిప్టు, ఇస్రేల్‌లను అమెరికా విజ్ఞప్తిచేస్తున్నదని అమెరికా విదేశాంగ కార్యాలయం నిన్న ప్రకటించింది.

ఇండో చైనాపై రష్యా బ్రిటన్ల చర్చ

లావోస్ సమస్య ప్రస్తావన

లండన్, ఏప్రిల్ 10: ఇండోచైనా యుద్ధవిరమణ ఒప్పందాన్ని అమలుజరిపేందుకు జెనీవా సమావేశపు సహాధ్యక్షులయిన బ్రిటన్, రష్యాలు బుధవారంనాడు సమావేశమవుతున్నవి. ఇంగులో బ్రిటిషు ప్రతినిధి లార్డు రీడింగ్ లావోస్ సమస్యను ప్రస్తావిస్తారని తెలుస్తున్నది. పథేలావ్ వివరణల సంకేమాయ్, రాంఘల్ రాష్ట్రాల అధికారాన్ని, పర్యవేక్షణ సంఘం ప్రతిపాదించినట్లుగా, లావోస్ ప్రభుత్వానికి అప్పగించలేదు.

వియత్నాం ఏకీకరణకు ఎన్నికలు జరిపే ఏర్పాటు చేయవలసింది. పర్యవేక్షణసంఘ అధ్యక్ష బాధ్యతను వహిస్తున్న భారతదేశం కోరగా ఈ సమావేశం జరుగుతున్నది.

రష్యా నాయకులకు ఆహ్వానం లేదు

బ్రిటిష్ ప్రభుత్వంపై ఆరోపణల ఖండన

లండన్, ఏప్రిల్ 8: [illegible]

పాకిస్తాన్‌కు వార్తల చేరవేత

భోపాలులో అరెస్టు

భోపాల్, ఏప్రిల్ 10: భోపాల్ నగరం మధ్యలో ఉన్న ఒక రేడియో సు కేంద్రంపై పోలీసులు గతిరాత్రి దాడిచేసి అనుమతిలేని వార్తలు చేరవేసే ప్రసార (ట్రాన్స్‌మిటింగ్ సెట్) యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఇక్కడినుంచి పాకిస్తాన్‌కు సమాచారం చేరవేసేందుకు ఈ యంత్రాన్ని ఉపయోగిస్తున్నారని పోలీసు అధికారులు చెప్పారు. ఈ యంత్రాన్ని రాష్ట్రప్రభుత్వానికి చెందిన నిపుణులు పరిశీలిస్తున్నారు.

శనివారం ఇక్కడ జరిగిన మతకలహాల సందర్భంలో మరో పాకిస్తాన్ హారుణ్ణి గతిరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. అంటే ఈ సందర్భంలో ఇంతవరకు ఆరుగురు పాకిస్తాన్ పౌరులు అరెస్టయినారన్నమాట.

నగరంలో అమలులో ఉన్న (కర్ఫ్యూ) నిషేధ నిబంధనలను ఉల్లంఘించినందుకు గతిరాత్రి 46 మందిని అరెస్టు చేశారు.

అల్జీరియా సమస్య

మండలికి అరబ్ దేశాల ప్రతిపాదన

కైరో, ఏప్రిల్ 10: అరబ్ రాజ్యాలు అల్జీరియా సమస్యను భద్రతా మండలికి ప్రతిపాదించనున్నవని తెలుస్తున్నది. దీనికి వెంటనే చర్యలు తీసుకోవలసిందని అరబ్ లీగ్ రాజకీయ సంఘం నిన్న రాత్రి కైరోలో తీర్మానించింది.

టర్కీలో పర్షియా రాజు పర్యటన

టెహరాన్, ఏప్రిల్ 9. జూన్ 1వ తేదీన మాస్కో వెళ్లేముందు పర్షియా రాజదంపతులు 8 రోజులపాటు టర్కీలో పర్యటిస్తారని పర్షియా విదేశాంగమంత్రి శ్రీ అర్దలాన్ నేడు ప్రకటించారు.

పర్షియా రాజదంపతుల మే 8వ తేదీన టర్కీకి బయలుదేరుతారు.

పుత్తూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయులు

పుత్తూరు, ఏప్రిల్ 8: తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘ సమావేశం నేడు జరిగింది. శ్రీ పి. సి. కృష్ణన్ అధ్యక్షత వహించారు. ఇంతవరకు జరిగిన కృషిని శ్రీ యస్. వెంకటసుబ్బరాజు సమీక్షించారు. కార్యవర్గం ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు—శ్రీ ఎ. వి. కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు-శ్రీ పి.సి. కృష్ణన్, కార్యదర్శి—శ్రీ యస్. వెంకటసుబ్బరాజు, సహాయ కార్యదర్శి—శ్రీ పి. కృష్ణమరాజు, సభ్యులు—ఆర్. చెంగల్రాజు, యం. శ్రీనివాసయ్య, పి రత్నస్వామి, జి. వేణుగోపాలరాజు, జి. లక్ష్మయ్య, టి. నారాయణరెడ్డి, సి. రామచంద్రయ్య, సుందరయ్య, యస్. గోవిందస్వామి, చెంగల్రాయరెడ్డి, సి. జయరామనాయుడు, కుప్పయ్యశెట్టి, కె. సుబ్రహ్మణ్యం పిళ్లై, యస్. వాసుదేవపిళ్లై, యస్. భాషా సాహెబ్ గారలను ఎన్నుకున్నారు. రాష్ట్ర సంఘ సభ్యునిగా శ్రీ సి. రామచంద్రయ్యను ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయులు పిల్లలకు ఉన్నత విద్యవరకు ఉచిత విద్యాబోధనా సౌకర్యాలు కలిగించాలని, నిర్బంధ ప్రాథమిక విద్య అమలు జరపాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

వృత్తి విద్యావిధానం మంచిది

మంత్రి శ్రీ లచ్చన్న ప్రసంగం

గురిజపూడి, ఏప్రిల్ 8: కండిమల్ల శారదాంబ బోర్డు ఉన్నత పాఠశాల పదవ వార్షికోత్సవం నిన్న మంత్రి శ్రీ లచ్చన్న అధ్యక్షతన జరిగింది. శ్రీ వి. వి. శివయ్య పతాకోత్సవం చేశారు. శ్రీ జి. వి. డానియల్ నివేదిక చదివారు. పంచాయతీబోర్డు మంత్రికి స్వాగత పత్రం సమర్పించింది. శ్రీ వల్లభనేని వెంకట్రామయ్య పథిను ప్రారంభిస్తూ పాఠశాల సాధిస్తున్న అభివృద్ధిని ప్రశంసించారు.

మంత్రి శ్రీ లచ్చన్న మాట్లాడుతూ విద్యాదానాన్ని మించినది మరొకటలేదన్నారు. కండిమల్ల తిరుపతిరాయుడు గారి ఔదార్యాన్ని కొనియాడారు. నేటి విద్యావిధానంలోని లోపాలను విమర్శిస్తూ బాపూజీ సూచించిన విద్యావిధానమే దేశానికి శ్రేయస్కరమన్నారు. అప్పుడే సత్ఫలితాలు చేకూరగలవని చెప్పారు. విద్యార్థులు శ్రమించడం నేర్చుకోవాలని కోరారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతిక విజ్ఞానాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు.

శ్రీ పిన్నమనేని రంగనాయకులు వందన మర్పించారు.

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రికి సన్మానం

విశాఖపట్నం, ఏప్రిల్ 8: ప్రఖ్యాత సాహితీపరులూ, కథకులూ అయిన శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రికి ఈ నెల 26న విశాఖపట్నంలో కవితా సమితి సన్మానం జరపడానికి నిశ్చయించింది. సన్మాన సంఘానికి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎ. వి. భానోజీరావు అధ్యక్షులు. శ్రీ కె. ఎస్. దత్తు, శ్రీ అప్పల సూర్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు, శ్రీ బి. జి. ఎం. ఎ. నరసింగరావు, శ్రీ పురిపండా అప్పలస్వామి కార్యదర్శులు. సన్మాన మహోత్సవానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహిస్తారు; శ్రీ పి. పార్థసారథి ప్రారంభిస్తారు.

ఈ సందర్భంలో, శాస్త్రిగారు రచించిన శతాధికమయిన గ్రంథాల (ముద్రితాలూ, అముద్రితాలూ) ప్రదర్శనం జరుగుతుంది.

తెనాలి తాలూకాలో పంచాయతి ఎన్నికల కార్యక్రమం

తెనాలి, ఏప్రిల్ 9: ఈ తాలూకాలో యీ క్రింది గ్రామాలలో పంచాయతిఎన్నికలు జరుగుతవని డిప్యూటి పంచాయతి ఆఫీసరు ఎన్నికోద్యోగి శ్రీ వి. చెంచయ్య తెలియజేశారు.

అబ్బనగూడవల్లి ఏప్రిల్ 17 తేదీ చెముడుపాడు 21 తేదీ పెనుగుదురుపాడు 23 తేదీ చిలుమూరు 26 తేదీ శృంగారపురం 29 తేదీ.

స్కూలు వార్షికోత్సవాలు

పాలకొల్లు

పురపాలక సంఘ మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం శ్రీ వాశిరెడ్డి వెంకట సుబ్బారావు అధ్యక్షతన యీ నెల 6న జరిగింది. నేతాజీ పోట్రేటోలు గారల చిత్రపటాలను శ్రీ బంగారు విశ్వనాథం, శ్రీ బంగారు అప్పారావు బహూకరించినవి) శ్రీ పి. యస్. రాజు, శ్రీ బంగారు విశ్వనాథం ఆవిష్కరించారు. శ్రీ సంధుల బుచ్చిరామయ్య నివేదిక చదివారు. నృత్యవినోద ప్రదర్శనలు జరిగాయి.

తర్వాత శ్రీ బంగారు అప్పారావు బహుమతులు పంచారు.

చాట్రగడ్డ

శ్రీ సనాతన వేదాంత నిష్ఠాశ్రమ ఉన్నత పాఠశాల సారస్వత సమాజ వార్షికోత్సవం గత నెల 31న శ్రీ గోగినేని రంగనాయకులు అధ్యక్షతన జరిగింది. శ్రీ యుతులు బోడేపూడి వెంకటావు, యార్లగడ్డ కుట్బారావు శ్రీ అంజనేయ శాస్త్రి, మైనేని రామబ్రహ్మయ్య, గదిని రాజగోపాలం ప్రసంగించారు. విద్యార్థులు విచిత్ర వేషాలు, నాటికలు ప్రదర్శించారు.

పలమనేరు

బోర్డు ఉన్నత పాఠశాల 9వ వార్షికోత్సవం 8వ తేదీ సాయంత్రం శ్రీ వి. శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగింది. వార్షిక నివేదిక శ్రీ ఆర్. వి. వెంకటరమణరావు చదివారు. పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు శ్రీ శ్రీనివాసన్ బహుమతులు పంచిపెట్టారు.

'ఆడది' నాటకం ప్రదర్శించారు.

రామకృష్ణాపురం అగ్నిప్రమాదం
ప్రభుత్వ సహాయం లభించే అవకాశం

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 8: సమీపంలో సేల రామకృష్ణాపురంలో, ఇప్పటికి మూడురోజుల క్రితం సంభవించిన అగ్నిప్రమాదం వలన 94 గృహాలు సంపూర్ణంగా దగ్ధంఅయినాయి. దాదాపు ఆరవై కుటుంబాలు నిరాశ్రయులు అయినారు.

ఏనుబంధల బస్తాల తిండిధాన్యమూ, కందులూ, వేరుశెనగకాయ, మిరపకాయలతో పాటు రైతుల వ్యవసాయ పరికరాలన్నీ ధ్వంసం అయిపోయాయని, అక్కడి ప్రజల సహాయం నిమిత్తము వెళ్ళివచ్చిన రాజకీయ కార్యకర్తలు తెలిపారు. బయటకి చేవడానికి వీల్లేకుండా, యిళ్ళతో సె అగ్నికి ఆహుతి యైపోయిన నగదు దాదాపు యిరవై వేల రూపాయల పైగా వుంటుందని కూడా తెలిసింది. ఒకగృహస్తుయింట్లో, మరునాడు జరుగనున్న వివాహానికి సమకూర్చిన సంభారం యావత్తు అగ్నికి అర్పితం అయిందట.

మొదట గ్రామానికి ఒక మూలగా అంటుకున్న యీ అగ్ని, గాలిపాటు [illegible]

ఖమ్మంలో స్టాంపుల కొరత

[illegible]

అమలు, అప్పీలు ఒకరే చూడరాదు

భూ సంస్కరణలపై ఖమ్మం వకీళ్ల తీర్మానం

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 7: [illegible]

సభలు-సమావేశాలు

[illegible]

నాగార్జున సాగర నిర్మాణం కార్యక్రమంపై శ్రీ స్లోకం విచారణ
నివేదిక రాగానే ప్రారంభం

కర్నూలు, ఏప్రిల్ 10: నాగార్జునసాగరం పనివారలకుగాను శ్రీ యస్. చక్రవర్తి జరుగుతున్న పనికురించీ, జరపబోయే పనికురించీ ఈ క్రింది వివరాలు తెలియజేశారు:

12 వేల ఘనపుటడుగుల నేల పునాది త్రవ్వకం, మట్టింపు ఆనకట్టకు 16 వేల ఘనపుటడుగుల రాతికట్టడం, పెద్ద ఆనకట్టకు 20 వేల ఘనపుటడుగుల రాతి కట్టడం ఈసంవత్సరం పూర్తిచేయాలి. ఈ సంవత్సరం ఇంకా గోడ్డు వంతెన, రెండుప్రక్కలా నివాసాలు, నీటికొరకు భూముల్ని సేకరించడం, ప్రత్యేక యంత్రపరికరాలు సేకరించడం ఈపనులు అరంభిసూతాయి.

ప్రాజెక్టుప్రాంతంలో పారిశుధ్యం, వైద్యపరిస్థితులు గమనించి విర్వాహకసంస్థ ఒక ముఖ్యవైద్యుని నియమించాలని నిశ్చయించింది.

1955-56 లో కేటాయించిన రూ 1 కోటి 11 లక్షలు పూర్తిగా వినియోగం అయింది. 1956-57 లో రూ 8 కోట్లు [illegible]

పుష్కరాల్లో సదుపాయాలు
ప్రభుత్వంచే సభ నియామకం

కర్నూలు, ఏప్రిల్ 10: [illegible]

నిమ్మ, నారింజ తోటలకు నీటి సరఫరా

[illegible]

క్రికెట్ మహాసభలో భారతదేశపు హక్కు

[illegible]

దివి తాలూకా గ్రామోద్యోగులు
చర్యకు మే ఆఖరు వరకు గడువు

[illegible]

త్రాగుడు నేరం కొట్టివేత
ఒక పోలీసు సాక్ష్యం: ఇంకో పోలీసుమౌనం

[illegible]

కోసూరు కొట్లాట సంఘటన
సెషన్సులో ముద్దాయిలకు శిక్షరద్దు

[illegible]

ఆర్థికాభ్యున్నతికి కుటీర పరిశ్రమలు
గూడూరు సభలో ప్రజలకు విజ్ఞప్తి

[illegible]

పవన్సజడ్జి క్రిందికోర్టు తీరులను రద్దుచేశారు.

ప్రాసిక్యూషన తరఫున పబ్లిక్ పాసిక్యూటరు శ్రీ. డి. మల్లిఖార్జునుడు ముద్దాయిల తరఫున యలమంచిలి నాగభూషణం వాదించారు.

బళ్లారికోసం సమైక్య కృషి

చేయాలని నిర్ణయం

బళ్లారి, ఏప్రిల్ 10: బళ్లారి భవిష్యత్తు సందర్భంలో జరిగిన అన్యాయాన్ని పరిష్కరించడానికి సమైక్యంగా అవిరళకృషి చేయగలని ప్రజలను నిజ్జ ప్రతిజ్ఞ చేస్తూ మున్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో తీర్మానించారు. సభకు శ్రీ ఆకుల వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

బళ్లారి జిల్లాలోని కన్నడ ప్రధాన ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో చేర్చే విషయాన్ని పునఃపరిశీలించమని భారత ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించినందుకు ఆంధ్ర శాసనసభను, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఈనెల 2వ తేదీన మైసూరు రాష్ట్ర శాసనసభలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లుపై వ్యాఖ్యానించుటూ భళ్లారి సంఘ సభ్యులపై ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య చేసిన విమర్శలను పార్లమెంట్ ఉభయసభల దృష్టికి, భారతప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి తగిన చర్యలను తీసుకోవలసిందని కోరుతూ మరో తీర్మానం చేశారు. శ్రీయుతులు పి. వెంకటసుబ్బారావు, ఎస్. ఎస్. శాస్త్రి, టి. మృత్యుంజయరావు, ఎస్. భక్తవత్సలం నాయుడు మొదలైనవారు సమావేశంలో పాల్గొన్నారు.

విశాఖ రేవు రాబడి

గత సంవత్సరం తగ్గుముఖం

విశాఖపట్నం, ఏప్రిల్ 10: విశాఖపట్నంరేవు రాబడి 1954-55 సంవత్సరంలో 1953-54 సంవత్సరం రాబడి కన్నా రూ 1146 వేలు తగ్గిపోయింది.

1953-54 లో రాబడి 78,31,915 రూపాయలు. 1954-55 సంవత్సరాంతంలో రాబడి 68,91,828. సగటున పరిపాలనా ఖర్చులు 1953-54 లో 83.7 అయితే 1954-55 ఖర్చులు 97.9 అయినాయి.

1954-55 లో నిర్మాణాల మీద రూ 48,15,118 ఖర్చు అయింది. 1953-54 లో రూ 15,42,288 ఖర్చు అయింది. 31-3-55 వరకూ విశాఖపట్నంరేవు నిర్మాణానికి రూ48298209 అయింది. 1954-55 లో 10,85,285 టన్నుల సరుకులు రేవులో దింపటం గాని - ఓడలకు ఎక్కించటంగానీ జరిగింది. 1953-54 లో 18,90,889 టన్నుల సరుకులు ఎగుమతి దిగుమతులు జరిగినాయి. 1954-55 లో ఎగుమతి 7,95,725; దిగుమతులు 2,89,510 టన్నులు.

ముఖ్యంగా ఖనిజాలు, బొగ్గు, బియ్యం, కరక్కాయలు, పొగాకూ ఎగుమతి అయ్యాయి.

దిగుమతులు పెట్రోలు, కిరసనాయిలు, బియ్యం, ఇనుమూ, ఉక్కూ, పెద్ద పెద్ద యంత్రసామగ్రి, పామాయిల్ రైలుపెట్టెలను సమకూర్చే ఫ్యాక్టరీ సామానులు. (స్వ. వి.)

భగవద్గీత:

'ధర్మక్షేత్రే కురుక్షేత్రే'

రచన: 'హసజ'

"ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో యుద్ధోత్సాహులైన నావారు, పాండవులు ఏమిచేశారు?" అని ధృతరాష్ట్రుడు సంజయుడిని అడిగాడు.

ఈ కురుక్షేత్రము ప్రత్యేకమైనట్టిది. ఏదో ఒకానొక క్షేత్రముమటుకే. అడియూ, కాలగర్భమున కలసిపోవునట్టిది.

కాని ధర్మక్షేత్ర మట్టిదికాదు. అది అంతటా వ్యాపించియున్నది. దాని పొలిమేరలకు ముగింపనునది లేదు. కాలగర్భములో కలసిపోవక, కాల తరంగములపై ప్రకాశిస్తూ తేలియాడుతూ వుంటుంది. త్రికాల విభాగము దానికి లేదు. కురుక్షేత్రపు ఎల్లలు దానికి హద్దులుకావు. అది కురుక్షేత్రాన్ని ఆ కాలాన్ని దాటి, నాడూ, నేడూ, ముందూకూడా వ్యాపించి వుంటుంది.

కాకపోతే కురుక్షేత్రమనే క్షేత్రంలో కి కూడా ధర్మక్షేత్రపు ఎల్లలు చొచ్చుకుపోయినయ్. నిజానికి ధర్మక్షేత్రంకాని క్షేత్ర మేదియున్నది?

లేదు.

కర్మ నానా విధములుగా ఉండవచ్చు. దాని కాధారభూతములగు క్షేత్రములూ నానావిధములుగా ఉండవచ్చు. కాని ధర్మము చాలబడినట్టి కర్మయుంటూ వుండదు. కాబట్టి కర్మ వైవిధ్యములో, క్షేత్ర వైవిధ్యములో ఒకేఒకఅంశంగా ఉండేదిమటుకు ధర్మము.

ఏమిటి ఈ ధర్మము?

ఈ సృష్టిని, విశ్వాన్ని చిరికి చిరికి పోనీయకుండా, భిన్నాభిన్నం కానీయకుండా పట్టివుంచేది ధర్మం. జీవుడిని పతనం కానీయకుండా ఉనికికి పట్టివుంచేది ధర్మం. సత్యానికి, 'సత్' ఏదో, ఉనికి ఏదో అట్టిదానికి నిన్ను నన్ను పట్టివుంచేది ధర్మము. జీవియొక్క యావత్తు ఆరాటమూ ఉనికి వంటిపెట్టుకొని వుండాలనే ఉంటుంది. మరణశయ్యపైన ఇదంతో స్థూలంగా కొట్టవస్తున్నట్లు కనబడుతుంది. కాబట్టే తాను చేసే ప్రతీదీ ధర్మాన్ని కనుగుణంగా చేవుందని భావిస్తాడు. సమర్థిస్తాడు. ఇచటే ధర్మాధర్మముల ప్రసక్తి ఆరంభమవుతుంది.

నువ్వు చేసేది ధర్మమా? నేను చేసేది ధర్మమా?

అయితే 'సత్' ఏదో, ఉనికి ఏదో అది దాని అంతర్నిహిత లక్షణాలచేతనే ధరింపబడుతూవుంటుంది. ఆ లక్షణాలకు విరుద్ధమైన లక్షణాలు ఉత్పన్నమవగానే, ఉనికినుంచి మనకు చ్యుతి కలుగుతుంది. పతనమవుతాం. అలా చ్యుతి కానీయకుండా మనను ఉనికిలో పట్టివుంచి లీనంచేసేది ధర్మం. చ్యుతిని గల్గించి, పతనం చేసేది అధర్మం.

ఎవడికీ బుద్ధిపూర్వకంగా కిందకు పడిపోవలెనని వుండదు. సరిగా నిలబడి ముందుకు సాగిపోవలెనని వుంటుంది. అందువల్లనే తనకు తోచినదల్లా, తను చేసినదల్లా అతనికి ధర్మంగానే గోచరిస్తుంది. కాని ఈ తోచుట, చేయుట, వీటిలో ఉనికి లక్షణాలను, 'సత్' లక్షణాలను మనం చొప్పించగలిగితేనే, మనకు తోచేది, మనం చేసేది ధర్మబద్ధమై వుంటుంది.

మరి, ఏది ఉనికికి అనువుగా వుంటుంది? ఏది ఉండదు?

ఉనికి అని అన్నప్పుడు, కేవలం నీ ఉనికి మాత్రమే కాదు; నా ఉనికి మాత్రమేకాదు. ఈ విశ్వం, జీవితం, వీటితో సంబంధంలేకుండావుంటే నీ ఉనికి యనిగాని, నా ఉనికి యనిగాని కాదు. అయితే విశ్వపుఉనికి మన ఉనికికి భిన్నంగా ఉన్నదనీకాదు. నిజానికి అందులో భిన్నత్వముంటూ వుండటానికి వీలులేదు.

విశ్వానికి నువ్వూ నేనూ భిన్నంగా వుండి, తత్ఫలితాలను అనుభవించవచ్చు. అంతేకాని, మనకు ప్రత్యేకంగా విశ్వం భిన్నంగాగాని, అనుకూలంగాగాని ఉంపటమంటూ వుండదు.

కాబట్టి ఉనికి అన్నప్పుడు, ఈ విశ్వపు ఉనికి. దాని అంతరార్థమును స్వరూప స్వభావములను అర్థం చేసుకుంటేనే, విశ్వపు ఉనికిని ఆధారం చేసుకుని ఉంటున్న మన ఉనికిని మనం ఏర్పరచుకొని, సరిగా అనుభవించ గలుగుతాం.

ఇక ధర్మము అన్నప్పుడు, విశ్వపు ఉనికికి సత్యానికి మనను పట్టివుంచేదే ధర్మమని గ్రహించాలి.

విశ్వమందు జనించి, జీవించి, విశ్వంలో లయమైపోయే మన యావజ్జీవితమూ, జీవితంలోని అంతాంశమూ యీ విశ్వసత్యంలో ముడివడియే వుంటుంది. ఆ 'ముడి'ని సరిగా బిగించేదే ధర్మం.

కాబట్టి ధర్మమనేది స్వార్థపరమయినట్టిదీ కాదు. పరార్థపరమైనట్టిదీ కాదు. వ్యక్తి తనకుతోచినట్లా ఎలా ధర్మం అనుకోవచ్చునో, అలాగే ఇతరులకు తోచినదల్లా కూడా ధర్మం అనుకోవచ్చును. ఎవడో ఏదో చెశాడుకాబట్టి దానికి ప్రతిగా నేను చేయటం నా ధర్మం అనటంలో వివేకం లేదు. ప్రతి చర్యకు ధర్మార్హత లేదు.

ఒకవిధంగాచూస్తే మన బతుకంతా చాలావరకు ప్రతి - చర్యగానే గోచరిస్తుంది. మన స్పందాలన్నీ ఇతరుల ప్రేరణలపై ఆధారపడి వుంటయ్. చూడటానికి, వినటానికి, ఆలోచించటానికి, చేయటానికి అవతల మరేదో వస్తుప్రేరణ లేకపోతే, మనం శూన్యులమై పోతాం. అంతేకాని మన చైతన్యం పైచెప్పిన ధర్మంపై ఆధారపడివుండదు. కాబట్టే మనమెంత గాఢాతిగాఢంగా ఆలోచనలను జరిపినప్పటికీ, ఎంతో ఉత్కృష్టంగా పనులను చేసినప్పటికిని, విశ్వగమనంతో స్పందించి, దాని ఉనికితో సంబంధాన్ని కల్పించుకోవలేకపోతున్నాం. అందుకే మన జీవితాలు బలహీనములై, కాంతిహీనములై ఆయోమయంగా వుంటున్నయ్. మన చేతులకు ఏదో చిక్కినట్టే వుంటుంది. తీరా బిగించిన గుప్పిటను తెరచిచూచుకుంటే, అక్కడ ఏమీ కనబడదు. ఆదిలో గాఢంగావున్న ప్రేమ చివరకు ద్వేషంగా పరిణమించటం కద్దు. ధన రాసుల మధ్య తృప్తి దూరమవుతూనే వుంది. త్యాగోదాత్తతలోకూడా 'స్వ' అనేదాని స్మృతి వేధిస్తూనేవుంటుంది. ఏ అనుభవమూ, క్రియారీతీ కూడా, మన మేఒద్దును చేరుకోవా లగుపంటున్నామో దానికి మనను చేర్చట్లేదు. ఈ విధంగా మనకు విశ్వానికి సంయోగము అభాసగా మాత్రమే వుంటూ, నిజానికి వియోగమే వాటిల్లుతోంది. ఎంతసేపటికీ మనం మనచుటూ నే ... దాటి తోడ్పడగలదనే నమ్మకంతోనే వ్యవహరిస్తాడు. తన వినాశనాన్ని తానే ఎవడూ కోరుకోడు. కాని అలా కోరకపోయినప్పటికీ, తనచేష్టలు సర్వసామాన్యంగా తన వునికికి తోడ్పడకపోగా, తన వినాశనానికే దోహదపడుతయ్. కాని ఈ విపర్యాసంలో కూడా వానికి తాను చేస్తోంది ధర్మమే అనే నమ్మకం వుంటూనే వుంటుంది.

విశ్వమునకు సరిగా నన్ను నిన్ను పట్టి వుంచేదేదో (ధర్మం) తెలుసుకోవలెనన్నచో, విశ్వగమనాన్ని మనం ముందు అర్థం చేసుకోవాలి.

విశ్వమని పదే పదే అంటాంగాని, నిజానికి విశ్వమనే యావత్తు స్పృహ మనకు సామాన్యంగా పోకదు. నా శారీరక మానసిక స్పందాలచే, సంబంధాలచే పరిమితమైన దాన్నే కొమాలుగా విశ్వంగా ఎంచుకుంటాను. అలాగే నీవూను. నిజానికి ఈ పరిమిత విశ్వాలు మన మన చిత్తప్రతిబింబాలు మాత్రమే. అయితే కనీసం వీటి స్పృహ కూడా మనకు ఉండదు. ఈ అస్థిపంజరాన్ని, మనోగహ్వరాన్ని దాటి విశ్వచిత్రంపైకి మన చూపును పోనిస్తేగదా, దాని సంగతి మనకు తెలియటానికి.

నువ్వూ నేనూ విశ్వంలో ఇమిడివున్నాము. నీలో నాలో విశ్వం చొచ్చుకుపోయివుంది. విశ్వగమనానికి వ్యతిరేకంగా నేను అడుగువేస్తే, నాకు పతనం తప్పదు. కాబట్టి నేను సరిగా నడవాలంటే, విశ్వ మెలా నడుస్తోందో పరికించాలి.

ఉదాహరణకు, నీవు నివాసమున్న ప్రాంతపు శీతోష్ణపరిస్థితులను, తదితర వివరాలను గ్రహించినప్పుడే, ముందుని శరీరయాత్రకు అనుగుణమైన విధానాల నేర్పచుకోగలవు. అట్టి గ్రహింపులేకుండా, కేవలం నీ శారీరక ప్రేరణలబట్టే ప్రవర్తిస్తే, త్వరలోనే నీ శరీరయాత్ర దెబ్బతింటుంది. భూమండలం, నక్షత్రమండలం...వీటన్నిటి పరస్పర ప్రభావాలమధ్య మనం మన ప్రయాణాన్ని సాగిస్తున్నాం.

ఇదివిధంగా చిత్తనిర్మాణం, పరిణామం, దాని ఆద్యంతాలు తెలియనిదే, మనకు దాని ప్రయోజనం సరిగా, సంపూర్ణంగా లభించదు.

కాబట్టి ఈ యావత్తుస్పృహ అనేది నిత్యజీవనానికి ఉపయోగపడని శుష్కవిచారణ కాదు. నిజానికి స్పృహే జీవితం. ఈ స్పృహను కలిగియుండటమే ప్రయోజనం. అది కన్నులాంటిది.

ఈ స్పృహ కేవలం మన అవసరాలచేత, భయాలచేత, ఆశక్తిచేత ఏదో ఒక్క స్థాయిలో పరిమితమై యుండకూడదు. ఈ స్పృహ వ్యాప్తిచెందుతున్నకొద్దీ, మన కింకెన్నో, ఇంకెన్నో నిజాలు అనుభవమవుతూ వుంటయ్.

ధర్మమేదో గ్రహించటానికి, అనుభవించటానికి ఈ స్పృహ మార్గము. ద్వారము. పైది కిందికి దిగిరావటానికి, కిందనున్నది పైకివెళ్లటానికి ఈస్పృహ సోపానపంక్తి. లోనిది పైకుబకటానికి, పైది లోపల లీనమవటానికి ఈ స్పృహ సాధనం.

3

'ఇదీ ధర్మం' అని ఖచ్చితంగా ఒకరు చెప్పినంతమాత్రాన, మనం నమ్మినంత మాత్రాన చాలదు. మన స్పృహలో మనం స్వయంగా దాన్ని అవగతం చేసుకోవాలి. ఈ స్పృహను మనోవాక్కాయకర్మలలో ప్రతిబింబించుకొంటూ పోవటమే ధర్మాన్వేషణ. విశ్వానుసరణ. ఉద్ధతి పతనాలుండవచ్చు. కాని ఇట్టి పతనం మరింత ఉద్ధతికే.

ఈ ధర్మక్షేత్రంలో నువ్వేమి చేస్తున్నావు? నేనేమి చేస్తున్నాను? ఇతరులేమి చేస్తున్నారు?

కౌరవ పాండవుల ధర్మపాలన ప్రచండ యుద్ధరంగానికి దారితీసింది. మనమన ధర్మపాలనలు కూడా బహువిధ సంఘర్షణలకే దారితీస్తున్నయ్.

మేల్కొని వున్నప్పుడు, గాఢ నిద్రలో వున్నప్పుడు, స్వాప్నిక స్థాయిలో వున్నప్పుడు మనం ధర్మక్షేత్రంలోనే తిరుగాడుతున్నాం. శరీరం ధర్మసాధనం.

ఎంతఅజ్ఞాని, పాపికూడా అ-ధర్మంలో ఎల్లకాలమూ స్థిమితంగా ఉండలేడు. ఎప్పటికైనా అతడు ధర్మంకై చేతులు చాచకతప్పదు. కనీసం మరణానికి పూర్వమైనా ధర్మం ద్యోతకమైన వ్యక్తి ధన్యుడు. దారుణ యుద్ధజ్వాలల్లోకి దూకబోతున్నప్పుడైనా, కౌరవ పాండవులకు ధర్మం ద్యోతకమైందా? ధర్మజిజ్ఞాస కలిగిందా?

మహాయుద్ధరంగములే ధర్మక్షేత్రములుకావు. పురాణపురుషులకు మాత్రమే సంబంధించినట్టిదికాదు ధర్మము. మన మన స్వల్ప జీవితాలు కూడా ధర్మక్షేత్రములే. విత్తులో మహావృక్షము దాగియున్నట్లు, నీ నా స్వల్ప జీవితములో విశ్వ మిమిడియున్నది. మనందరకూ సంబంధించినట్టిది ధర్మము. ఆ దీపము నీలో నాలో సర్వదా వెలుగుతూ ఉండాలి. మనోవాక్కాయ కర్మల్లో అది ప్రకాశిస్తూ వుండాలి. చిత్తవృత్తుల చిమ్మచీకట్లలో ఆదీపాన్ని వెలిగించుకుందాం.

ఈ మహావిశ్వ రథచక్రాల అంతరాంతర చక్రాల్లో ఒక చిన్నచక్రం నీవు. నీ చిన్నచక్రాన్ని నీవు ఇరుసునుంచి లాగేసి, దానికింద అణగారిపోకు. దానిని విశ్వచక్రానికి పూన్చితే చిన్నచక్రమైన నీవు క్రమంగా విశ్వరథమునె ఎక్కినవాడవు కాగలవు. అప్పుడు రథము, సారథి, మార్గము, అశ్వములు ఈ విభాగములన్నీ యుంలోపించి, విశ్వంలో ఐక్యమైపోతావు. నీలోకి విశ్వాన్ని ఎత్తి తెచ్చుకుంటావు. అప్పుడు నీవే ధర్మానికి మూల ... కాదు. ... ఆట్టి నీ చూపు, నీ మాట, చేష్ట ఇతరులనుకూడా పైకెత్తి

హైదరాబాదు పోలీసు గస్తీ

అనుమానితులపై నిఘా

సికిందరాబాదు, ఏప్రిలు 7: హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో నేరాలను నిరోధించి, నేరస్థుల రాకపోకలసుస్తు నిఘా వుంచే విందుకై నగర పోలీసుశాఖ ఒక క్రొత్త పథకాన్ని తయారు చేశారు.

ఈ పథకం క్రింద ప్రతి పోలీసు స్టేషను క్రింద కల ప్రాంతాన్ని కొన్ని విభాగాలుగా విభజించి ప్రతి విభాగానికి ఒక 'హెడ్ కానిస్టేబులును బాధ్యుడుగా' చేస్తారు. తన విభాగంలో హెడ్ కానిస్టేబులు ఇతర కానిస్టేబుల్సుతో కలిసి రాత్రి అంతా వరుసగా గస్తీ తిరుగుతూ, అనుమానాస్పదులైన వ్యక్తుల కదలికలను కనిపెడ్తూ వుంటారు.

దోచివేయడానికి కొన్ని ఇళ్లను దొంగలు సాధారణంగా పగలే చూసి నిర్ణయించుకుంటారనే విశ్వాసంపైన ఈ పథకం ఆధారపడి వుంది. ఆయా ప్రాంతాలలో కల నేరస్థులు, నేరాలకు ఉద్యమించకుండా వుండే విందుకై వారి ఆచూకీని పోలీసులు ఎప్పటికప్పుడు తీస్తూనే వుంటారు. ఇంతే కాక రాత్రిళ్లు తాళాలు వేసివున్న ఇళ్లను కూడా పోలీసులు ప్రత్యేకంగా కనిపెడ్తూ వుంటారు.

ప్రతి ప్రాంతంలోను పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నదీ లేనిదీ పరిశీలించేందుకు ఉన్నతాధికార్లు అప్పుడప్పుడు హఠాత్తుగా తనిఖీ చేస్తూ వుంటారు. పోలీసుల గస్తీపై సబ్ ఇన్స్పెక్టర్లు అజమాయిషీ చేస్తూ వుంటారు. స్వ. వి.

హైదరాబాదులో అల్ప సంఖ్యాకులు

హైదరాబాదు, ఏప్రిలు 7: పునర్వ్యవస్థిత హైదరాబాదు రాష్ట్ర ప్రాంతాలలో వుండబోయే, భాషా విషయిక అల్ప సంఖ్యాకులకు వుండవలసిన సరి రక్షణలు గూర్చి పరిశీలన చేసి, వాటిని రూపొందించే విందుకై ఇదుగుర సభ్యులతో కల ఒక ఉపసంఘాన్ని, నేటి సాయంత్రం, ఉర్దూ హాలులో జరిగిన అల్పసంఖ్యాకుల ప్రతినిధుల సమావేశం నియమించింది.

సమావేశానికి శ్రీ ఫజుల్ రహమాన్ అధ్యక్షత వహించారు.

ఉప సంఘంలో ఈ క్రింది వారు వున్నారు: శ్రీయుతులు ఫజ్లుల్ రహమాన్, మనోహరరాజ్ సక్సేనా, రామచంద్రరావు వందాపూర్కర్, హబీబుర్రహమాన్, హారూన్ ఖాన్ షేర్వానీ. స్వ. వి.

కృష్ణా జిల్లా వాణిజ్యమండలి

బందరు, ఏప్రిల్ 6: కృష్ణా జిల్లా వాణిజ్యమండలి సమావేశం గతనెల 31న జరిగింది. శ్రీ ఎ. యస్. రావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జల్లు రామారావు, ఆర్. డి. యల్. నరసింహమూర్తి, మెట్ల చినసుబ్బయ్య, ఓరుగంటి రాములు,లను సభ్యులుగా చేర్చుకున్నారు.

కలవు. వ్యక్తిత్వమనునది కేశోరమైన అవతిక్రమ్యమైన శాశ్వతిస్థాయి కాదు. ...

ఇండొనీషియా విదేశాంగ నీతి

డచ్చి యూనియన్‌తో తెగతెంపులు

జకర్తా, ఏప్రిల్ 9: ఇండొనీషియా 'స్వతంత్రం'గా నూ 'చురుకు'గానూ ఉండే విదేశాంగ విధానాన్ని అనుసరిస్తుందని ప్రధాని డాక్టర్ అలీ శాస్త్రోమిజోజో ప్రతినిధి సభలో వెల్లడించారు.

జాతీయ పరిశ్రమలకు విదేశీయుల పోటీ నుంచి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది.

ఇండొనీషియా పథ, హాలెండుతో చేసుకున్న ఒడంబడికల నన్నిటినీ రద్దు చేసుకునే ఒక ప్రభుత్వ బిల్లుకు ప్రాధాన్యం యిస్తుందనీ, దీంతో డచ్చియూనియన్‌తో తమ సంబంధాలు పూర్తిగా తెగతెంపులు అయిపోతాయనీ పేరన్నారు.

డాక్టర్ శాస్త్రమిజోజో యింకా యిలా అన్నారు: డచ్చి పశ్చిమ న్యూగినీపైగూడా పూర్తి అధికారాన్ని సంపాదించడానికి, ఇండొనీషియా, యితరత్రా పలన విధానాన్ని ప్రతిఘటించే శక్తులను హెచ్చగట్టుకు రావాలి.

ఉత్తరోత్తరా ప్రపంచ గతిని రూపొందించగోరే నూతన శక్తులు, రెండో ప్రపంచ యుద్ధం తరవాత విపరీతంగా అభివృద్ధి పొందుతున్నాయి.

ఈ రోజున ప్రపంచంలో రెండే కూటాలున్నాయి. మొదటిది పశ్చిమ యూరప్‌లోని పురాతనదేశాలు, అమెరికా, కెనడా దేశాలు. రెండోకూటం కమ్యూనిస్టు దేశాల వరుస. ఈ రెండో తరహా దేశాల ఆర్థిక సంపదను మనం విస్మరించలేము.

మనం యీరాజకీయ, సైనిక కూటాలలో దేనిలో చేరినప్పటికీ పరిస్థితి యింకా తీవ్రం కాగలదని ప్రభుత్వం తలుస్తున్నది.

దీనికి బదులు, రాజకీయ, సాంఘిక ఆర్థికవిధానాలలో ప్రమేయం లేకుండా అన్ని దేశాలతో పరస్పర గౌరవ, హోదాలు యినుమడించే విధంగా ఇండొనీషియా సంబంధాలు బలపరుచుకోవాలని ప్రభుత్వం కోరుతున్నది.

అంతర్జాతీయ పరిస్థితులలో పురోగమించేవిధంగా సరియైన తరుణంలో మరొక ఆసియా ఆఫ్రికా సమావేశాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

దీన్ని పాశ్చాత్యవర్గాలు ఇండొనీషియా వ్యతిరేకోద్యమంగానీ శ్వేతవ్యతిరేక ఆసియా ఆఫ్రికా ఉద్యమంగాగానీ తీసుకోరని భావిస్తాను.

ఇతర రాజ్యాలకు సహాయం చేయగలిగె శక్తి సామర్థ్యాలు అమెరికాకు ఉన్నాయి. మా స్నేహసంబంధాలు భద్రంగా ఉండేటట్లు మన మార్గాన్ని నిర్ణయించుకుంటాం. ఆ విధంగానే కమ్యూనిస్టుదేశాల సహాయాన్నికూడా వినియోగించుకోటానికి సిద్ధంగా ఉన్నాం.

ఇటీవల ప్రపంచ రాజకీయ పరిణామాలు ఆసియా ఆఫ్రికా రాజ్యాలలో కొత్త సమస్యలను ఉత్పన్నం చేశాయి





పూర్వపు స్వదేశ సంస్థానాలు తమతమ సైనిక వ్యవస్థలకోసం ఏర్పాటు చేసుకున్న పతాకాలను—ముఖ్యంగా హైదరాబాదు సంస్థానాలవి—డెహ్రాడూన్ సైనిక కళాశాలలో దాచి వేశారు. వాటికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వాడకం లేకుండా పోయింది. దాచి వేసేముందు జరిగిన పతాక సైనికాభివందనోత్సవం—బ్రిగేడియర్ రణధీర్ సింగ్ వందనం స్వీకరిస్తున్నారు.

రాగి గనుల తవ్వకం సంస్థ

భారత ప్రభుత్వ వైఖరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: బీహార్ రాష్ట్రంలో పని చేస్తున్న రాగి గనుల త్రవ్వకం సంస్థనుగాని, ఆ సంస్థ కౌలు పద్ధతిలో పని చేయిస్తున్న గనులనుగాని స్వాధీనం చేసుకునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు.

ప్రభుత్వ యాజమాన్యాన రాగి గనులను త్రవ్వించే విషయమై సహజ వనరుల శాఖ మంత్రి నిన్న చేసిన ప్రకటనను ప్రభుత్వ ప్రతినిధులలో ఒకరు నేడు ఇట్లా వివరించారు: "రాగి గనులలో జరుగుతున్న పనికి ఇబ్బంది కలిగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. కనుక బీహారు రాష్ట్రంలోని రాగి గనుల త్రవ్వకం సంస్థనుగాని, కౌలు పద్ధతిలో ఆ సంస్థ పని జరిపిస్తున్న గనులనుగాని స్వాధీనం చేసుకునే సంకల్పం ప్రభుత్వానికి లేదు. ప్రస్తుతం దేశంలో "ఇండియన్ కాపర్ కార్పొరేషన్" సంస్థ ఒక్కటే రాగిగనుల త్రవ్వకంపని చేయిస్తున్నది. అందువల్ల రాగి గనుల త్రవ్వకం పనిని ప్రభుత్వమే ప్రారంభించి రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో రాజస్థాన్‌లో ఒక గనిని త్రవ్వించాలనే సంకల్పం ఉన్నది."

"సన్నా ప్రైమండ్ సిండికేట్ ఆధీనంలోగల ప్రాంతాలతో సహా పన్నాలో వజ్రాలు దొరికే ప్రాంతాలన్నింటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ప్రభుత్వమే స్వయంగా వజ్రాల త్రవ్వకం పని సాగించడమో లేక, ప్రస్తుతం ఉన్న సంస్థలను వాటాదారులుగా చేర్చి ఏర్పాటు చేసే కొత్త సంస్థ అజమాయిషీలోను వజ్రాల త్రవ్వకం పని చేయించవలసి ఉన్నది. మంత్రి నిన్న ప్రకటనలో చెప్పినట్లు వజ్రాల ప్రాంతాలను ఏ విధంగా స్వాధీనం చేసుకోవలసింది ఇంకా నిర్ణయం కాలేదు".

రైలు క్రింద మనిషి మరణం

బాపట్ల, ఏప్రిల్ 8: కంకట పాలెం గ్రామస్థుడు శ్రీ యార్లగడ్డ వెంకటప్పయ్య కుమారుడు హనుమంతరావు, మొన్న రాత్రి లేదీవ ప్యాసెంజరు రైలు బండి క్రింద ప్రమాదవశాత్తు పడి మరణించాడు. ఒంగోలు రైల్వే పోలీసులు పంచాయితీ జరిపి, ప్రమాదవశాత్తు రైలు క్రిందపడి మరణించాడని నిర్ధారణ చేశారు.

శ్రీ కళానికేతన్ (మద్రాసు) ద్వితీయ వార్షికోత్సవంలో శ్రీమతి కమలా లక్ష్మణ్ భరతనాట్యం చేసింది—ఒక భంగిమ.

ఆంధ్రప్రభుత్వ సచివాలయం

కర్నూలు, ఏప్రిల్ 12: ఏప్రిల్ 16 నుంచి వేసవి కాలం వెళ్లేదాకా ఆంధ్ర ప్రభుత్వ సచివాలయ కార్యాలయాలు ఉదయం 7-30 నుండి 1 గంట వరకు పని చేస్తాయి.



మీరట్‌లో సైనికశాఖ నిర్వహిస్తున్న పశువుల కేంద్రంలో 'హార్బన్స్' అనే ప్రత్యేకజాతి ఆబోతును రక్షణమంత్రి డా॥ కట్జూ చూస్తున్నారు.



చీరాల ఆర్య వైశ్య యువజన సంఘ 17వ వార్షికోత్సవంలో నాగస్వర కచ్చేరి జరిపిన "నాగస్వర విద్వాన్ శ్రీ అలివేలు వెంకయ్యకు శ్రీ వేదరి సుబ్బారావు రజితపాత్రి బహూకరిస్తున్నారు.

సౌదీ అరేబియాతో యమన్ సైనిక కూటం

తటస్థ అరబ్ బృందానికి బలం

కైరో, ఏప్రిల్ 10: యమన్ రాజు సయీఫ్ అల్ ఇస్లాం అహమద్ సౌదీ అరేబియాతో ఒకపరస్పర సైనిక ఒప్పందంపై సంతకం చేశారని జెద్దానుంచి నేడు వార్తలు వచ్చినవి. దీనితో ఈజిప్టు, సిరియా, సౌదీ అరేబియా, జోర్డాన్‌లు కలిసి ఏర్పాటు చేసిన తటస్థ అరబ్ కూటమిలో మరొక రాజ్యం చేరింది.

సిరియా జోర్డాన్ ప్రతిజ్ఞ

అరబ్ జాతీయుల పుణ్యస్థలాలనూ, అఖిల అరబ్ ప్రపంచాన్ని రక్షించేందుకు సహకరిస్తామని జోర్డాన్ పాలకుడు హుసేన్ రాజు, సిరియా అధ్యక్షుడు షుక్రీ అల్ కువతిలీ నేడు ప్రతిజ్ఞ చేశారు. 800 సం॥ల కిందట జెరూసలేం కొరకు క్రైస్తవులకూ, అరబ్బులకూ జరిగిన మత యుద్ధాల్లో ప్రముఖ అరబ్ నాయకుడు సలాడీన్ సమాధి దగ్గర వీరీ ప్రతిజ్ఞ చేశారు.

వీరు ఉభయులూ రేపొక సంయుక్త ప్రకటన చేస్తారనీ, ఇంకులో అరబ్ రాజ్యాలకు సంతోషకరమయిన సంగతులు ఉండగలవనీ తెలుస్తున్నది.

బాగ్దాద్ దేశాలకు బ్రిటన్ సహాయం

టెహరాన్, ఏప్రిల్ 10: బాగ్దాద్ రక్షణ కూటమిలో ఉన్న దేశాలకు సాంకేతిక సహాయం చేసే నిమిత్తం 2½ లక్షల పౌనులు ఇవ్వటానికి అంగీకరించింది. బ్రిటిషు విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ లాయిడ్ నేడిక్కడ బాగ్దాద్ మండలి ఆర్థిక సంఘంలో ఈ ప్రతిపాదన చేశారు.

బాగ్దాద్‌లో అణుశక్తి కేంద్రం నెలకొల్పటానికి బ్రిటను ధన సహాయం చేసి ఉన్నది.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St. Madras-1, Editor S. Sambhu Prasad,